TO-DAY TELANGANA News Channel
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

**విలేకరులు కావలెను**

మా తెలుగు దినపత్రిక, న్యూస్ ఛానల్‌కు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో, అన్ని మండలాల్లో రిపోర్టర్లుగా పనిచేయాలన్న ఉత్సాహం, మీ ప్రాంత స్థితిగతులపై అవగాహన కలిగిన ఔత్సాహిక యువతీ యువకులకు మా ఆహ్వానం. వివరాలకు సంప్రదించండి.

**98665 32777**

TO-DAY TELANGANA News Channel

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక నిజం మా నైజం

పంచాంగం - 12 జూన్ 2025 - గురువారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు
జ్యేష్ఠ మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - తె. 5:45
సూర్యాస్తమయం - సా. 6:46
తిథి - పాడ్యమి మ. 2:25 వరకు - తరువాత విదియ
సంస్కృత వారం - బృహస్పతి వాసరః
నక్షత్రం - మూల రా. 9:47 వరకు - తరువాత పూర్వాషాఢ
యోగం - శుభ మ. 1:54 వరకు
కరణం - కౌలవ మ. 2:25 వరకు, కౌలవ మ. 2:25 వరకు
వర్జ్యం - రా. 8:13 నుండి రా. 9:56 వరకు
దుర్ముహూర్తం - మ. 3:18 నుండి సా. 4:10 వరకు, మ. 3:18 నుండి సా. 4:10 వరకు
రాహుకాలం - మ. 1:53 నుండి మ. 3:31 వరకు
యమగండం - తె. 5:45 నుండి ఉ. 7:22 వరకు
గుళికాకాలం - ఉ. 9:00 నుండి ఉ. 10:38 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:09 నుండి తె. 4:57 వరకు
అమృత ఘడియలు - మ. 3:08 నుండి సా. 4:51 వరకు
అభిజిత్ ముహూర్తం - ఉ. 11:50 నుండి మ. 12:42 వరకు

సంపుటి: 2 సంచిక: 233 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ గురువారం, జూన్ 19 2025 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,




## ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

☛జి7 సదస్సులో ప్రధాని మోడీ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, జూన్ 18:** ఉగ్రవాదం ఎక్కడున్నా, ఏ రూపంలో ఉన్నా అది మానవాళికి ప్రధాన శత్రువని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కెనడాలో జరిగిన జీ7 సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని బహిరంగంగా సమర్థించే దేశాలు తగిన మూల్యం చెల్లించుకుంటాయని హెచ్చరించారు. ఏప్రిల్‌లో జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి మానవత్వంపై జరిగిన దాడిగా మోదీ అభివర్ణించారు.

మిగతావి 2లో





## హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్

☛జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్
☛డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని వెల్లడి
☛తెలంగాణ రైజింగ్‌లో గూగుల్ తోడ్పాటు అవసరమన్న సీఎం

**హైదరాబాద్,జూన్ 18:** ప్రపంచం మొత్తం డిజిటల్ యుగంగా మారుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ సమాచారం భద్రంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉన్నట్లే అని చెప్పారు. హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీ రింగ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని చెప్పారు. 'గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం. నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం. ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారుతోందని ఈ సందర్భంగా అన్నారు.. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ మారాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్‌లో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరు లుగా మారుస్తున్నాం అన్నారు. ఇక్కడి మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారు. ప్రభుత్వంలో నూతన ఆవిష్కరణలు, విధానాలు తీసుకొచ్చాం'అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో గూగుల్ మొదటి సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇది ప్రపంచంలో ఐదవది మాత్రమే అని తెలిపారు. గూగుల్ ప్రారంభించినప్పటి

మిగతావి 2లో



## ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు చోటు ఉండకూడదన్నారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువు. ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టే అన్ని దేశాలు దీన్ని వ్యతిరేకించాలి. ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం మన ఆలోచనలు, విధానాలు స్పష్టంగా ఉండాలి. ఏదైనా దేశం ఉగ్రవాదానికి మద్దతిస్తే అందుకు ఆ దేశం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మోదీ పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్ దేశాలు అనిశ్చితి, సంఘర్షణలతో ఎక్కువగా బాధపడుతున్నాయని మోదీ వ్యాఖ్యానించారు. ఆహారం, ఇంధనం, ఎరువులు, ఆర్థిక సంక్షోభాలతో ముందుగా దెబ్బతినేది వారేనన్నారు. గ్లోబల్ సౌత్‌లో నెలకొన్న ఆందోళనలు, ప్రాధాన్యతలను ప్రపంచ వేదికపై లేవనెత్తడాన్ని భారత్ తన బాధ్యతగా భావిస్తోందన్నారు. ఇక, ప్రధాని డీప్‌ఫేక్ గురించి కూడా మాట్లాడారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయమన్న మోదీ.. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌పై వాటర్ మార్కింగ్ లేదా స్పష్టమైన గుర్తు ఉండాలన్నారు. ఈ శతాబ్దంలో సాంకేతికతపై పరస్పర సహకారం అవసరమన్నారు. కృత్రిమ మేధస్సు చుట్టూ ఉన్న ఆందోళనలను పరిష్కరించి, ఆవిష్కరణలు ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో మోదీ కెనడా ప్రధాని మార్క్ కార్నీ, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, జపాన్ ప్రధాని షిగెరు ఇషిబాతో సహా పలువురు ప్రపంచ నాయకులను కలిశారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని ఐరోపాలోని క్రొయేషియాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

## మావోలకు మరో ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

సభ్యురాలు అరుణతో పాటు కేంద్ర కమిటీ సభ్యుడుయ గాజర్ల రవి అలియాస్ ఉదయ్, ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ ఏసీఎం అంజు ఉన్నట్లు గుర్తించారు. ఘటనాస్థలంలో మూడు ఏకే 47 రైఫిల్స్‌ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. 2018లో డుంబ్రిగుడ సమీపంలో జరిగిన ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ హత్య కేసులో అరుణ నిందితురాలిగా ఉన్నారు. ఆమె స్వస్థలం విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం కరకవానిపాలెం. ఉదయ్‌పై రూ.25లక్షలు, అరుణపై రూ. 20లక్షల రివార్డు ఉంది. మావోయిస్టుల మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తీసుకురానున్నారు. కాల్పులు జరిగిన ప్రాంతానికి మారేడుమిల్లి సీఐ, దేవీపట్నం ఎస్సై, పోలీసు సిబ్బంది బయల్దేరారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో కొత్త విషయాలు

(మొదటి పేజీ తరువాయి)

మాజీ చీఫ్ ప్రభాకర్ రావుపై ఆరోపణలు వచ్చాయి. 2023 నవంబర్ 15 నుండి 30వ తేదీ మధ్యలోనే కనీసం 618 మంది నేతల ఫోన్లను ట్యాప్ చేశారట. ఇందులో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వైసీపీ నాయకులు కూడా ఉన్నారు. గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేశ్ రెడ్డి, కోటింరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి వంటి నాయకుల ఫోన్లను కూడా ప్రభాకర్ రావు నేతృత్వంలోని బృందం ట్యాప్ చేసినట్లు సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీ సహా అనేక పార్టీల కీలక నేతలు, అనుచరుల ఫోన్లు కూడా ట్యాపింగ్ లక్ష్యంగా మారాయి. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) వేగంగా దర్యాప్తు కొనసాగిస్తోంది. నిన్న ఒక్కరోజే తొమ్మిది మంది సాక్షుల స్టేట్‌మెంట్‌లు రికార్డు చేశారు. అందులో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, గద్వాల మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సరిత, ఆమె భర్త తిరుపతయ్య, గాంధీ భవన్‌కు చెందిన నలుగురు ఉద్యోగులు ఉన్నారు. ఇవన్నీ మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు ఇచ్చిన ఆధారాలతో వెలుగులోకి వచ్చాయి. ఈ రోజు పీసీసీ అధికార ప్రతినిధి జయపాల్ రెడ్డి సిట్ ముందు హాజరై స్టేట్‌మెంట్ ఇచ్చారు.

## గాంధీభవన్‌లో వినతుల స్వీకరణ

**- సమస్యల పరిష్కారంపై మంత్రి తుమ్మల**

/హైదరాబాద్,జూన్18: రాష్ట్రంలోని పేద, బడుగు బలహీనవర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి గాంధీభవన్‌లో మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మంత్రి తుమ్మల తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ ఆదేశాల మేరకు ప్రతివారం ఒక్కో మంత్రి గాంధీభవన్‌కు వచ్చి పేదల నుంచి వివిధ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. సమస్యలను బట్టి సంబంధిత జిల్లా కలెక్టర్లు, మంత్రులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు వివరించారు. గాంధీభవన్‌కు వెళితే తమ సమస్యలు పరిష్కారమవుతాయన్న నమ్మకం, విశ్వాసం

## హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్

(మొదటి పేజీ తరువాయి)

నుంచి ప్రపంచం మారిపోయిందని.. నేడు మన జీవితాలు పూర్తిగా డిజిటల్‌గా మారాయన్నారు. గోప్యత, భద్రత గురించి నేడు ఆందోళన చెందుతున్నామని తెలిపారు. మన ఆర్థిక వ్యవస్థ, మన ప్రభుత్వం, మన జీవితాలు డిజిటల్‌గా మారాయి. డిజిటల్ సురక్షితంగా ఉంటే, మనం మరింత అభివృద్ధి చెందుతామని చెప్పుకొచ్చారు. అధునాతన సైబర్ సెక్యూరిటీ, భద్రతా పరిష్కారాల కోసం గూగుల్ ఈ సైబర్ సెక్యూరిటీ హబ్‌ను ఉపయోగిస్తున్నందుకు గర్విస్తున్నట్లు తెలిపారు. ఇది నైపుణ్య అభివృద్ధిపై దృష్టి పెడుతుందన్నారు. ఉపాధిని సృష్టించడంతో పాటు దేశం సైబర్ భద్రతా సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. చెడు చేయవద్దన్నది గూగుల్ సంస్థ సిద్ధాంతమని.. ఈ విధానాన్ని తాను ఇష్టపడుతున్నట్లు తెలిపారు. గూగుల్‌లా, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మంచిని మాత్రమే చేస్తుందని నమ్ముతున్నానన్నారు. ఈ విధానం వల్ల ప్రయోజనాలు కొంత నెమ్మదిగా కనిపిస్తాయని.. అయితే మనం దీర్ఘకాలికంగా దృష్టిపెట్టి పనిచేయాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలు ఉత్తమ పెట్టుబడికి అనుకూల రాష్ట్రం కోసం శోధిస్తే దానికి సమాధానం తెలంగాణ అని వస్తుందన్నారు. సెర్చ్‌లో మొదటి లింక్ హైదరాబాద్ వస్తుందని సీఎం రేవంత్ అన్నారు. దీనిని తెలంగాణ రైజింగ్ అని పిలుస్తామని... 2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. 1 కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. గూగుల్ ఆఫీస్ పక్కన రెండున్నర ఎకరాల్లో స్వయం సహాయక సంఘాల మహిళల కోసం స్టాల్స్ ఏర్పాటు చేశామని.. రైతులను సంపన్నులుగా తయారు చేయడంతో పాటు సంతోషంగా ఉంచాలను కుంటున్నామని తెలిపారు. యువతలో నైపుణ్యాలు పెంచడంతో పాటు వారికి ఉపాధి కల్పించాలని అనుకుంటున్నట్లు చెప్పారు. అందుకు గూగుల్ మద్దతు కావాలని.. తెలంగాణ రైజింగ్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా కావాలని కోరుకుంటున్నామన్నారు. గూగుల్, హైదరాబాద్ పాత స్నేహితులన్నారు. 2007లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గూగుల్ తన మొదటి కార్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. దాదాపు 7,000 మంది గూగుల్ ఉద్యోగులు నేడు హైదరాబాద్‌ను తమ ఇల్లుగా భావిస్తున్నా రన్నారు. విద్య, భద్రత, మ్యాప్‌లు, ట్రాఫిక్, స్టార్టప్‌లు, ఆరోగ్యం ఇలా అనేక రంగాలలో గూగుల్‌తో కలిసి పనిచేస్తున్నామన్నారు. గూగుల్ ఒక వినూత్న సంస్థ, తమది ఒక వినూత్న ప్రభుత్వమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించినట్లు చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వాలు ట్రాన్సజెండర్స్‌ని నిర్లక్ష్యం చేశాయన్నారు. జీహెచ్‌ఎంసీ కూడా వివిధ పనుల కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించుకుంటోందన్నారు. నాణ్యమైన విద్య తమ లక్ష్యమని.. ఇందుకోసం యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకువస్తున్నామని తెలిపారు. తెలంగాణలో ప్రతీ సంవత్సరం 1.10 లక్షల ఇంజనీర్స్ కాలేజ్‌ల నుంచి వస్తున్నారని... చాలా మంది విద్యార్థులకు నైపుణ్యం ఉండడం లేదన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు కోసం ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందరికీ ఆరోగ్యం తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇవే తన ప్రధాన ఆవిష్కరణలన్నారు. 'గూగుల్ లాగానే, నా ప్రభుత్వంలో భాగస్వాములైన మహిళలు, యువత, రైతులు, పేదలు, మధ్యతరగతి, సీనియర్ సిటిజన్లు, పిల్లలకు ఉన్నతమైన జీవన ప్రమాణాలు కల్పించాలని కోరుకుంటున్నాను. మనం కలిసి గొప్ప ప్రమాణాలను సృష్టిద్దాం. హైదరాబాద్‌లో మీ కొత్త సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేసినందుకు మరోసారి అభినందిస్తున్నాను. మేం గర్వపడేలా మీరు పనిచేస్తారని విశ్వసిస్తున్నాను' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఆసియా-పసిఫిక్ రీజియన్‌లో టోక్యో తర్వాత గూగుల్ మొదలుపెట్టిన రెండో సెంటర్ ఇది. ఇక ప్రపంచవ్యాప్తంగా చూస్తే ఇది ఐదవది కావడం గమనార్హం. గతేడాది ఆగస్టులో సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, హైదరాబాద్‌లో ఈ సెంటర్ ఏర్పాటు చేయాలని కంపెనీ ప్రతినిధులను కోరారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రతా వ్యవస్థలు, ఆన్‌లైన్ సేఫ్టీ టూల్స్‌ను అభివృద్ధి చేయడంలో ఇది కీలకంగా పనిచేయనుంది. ప్రపంచ నిపుణులు, పరిశోధకులు ఇందులో భాగమవుతారు. ఈ కేంద్రం ద్వారా వేలాది ఉద్యోగ అవకాశాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్ర యువతకు లభించే అవకాశముంది. ఐటీ రంగంలో తెలంగాణ మరింత ముందుకు దూసుకుపోతుందన్నది ఈ అభివృద్ధి సంకేతం.

## బనకచర్లపై కేంద్రానికి ఫిర్యాదు

- నేడు ఢిల్లీలో కేంద్రమంత్రిని కలవనున్న సిఎం
- పోలవరం-బనకచర్లతో తెలంగాణకు అన్యాయం
- ఎంపిలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్

/హైదరాబాద్, జూన్ 18: బనకచర్ల విషయంలో ఎపి దూకుడుకు కళ్లెం వేసేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు గురువారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌ని సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల నేతృత్వంలోని బృందం కలవనుంది. బుధవారం సాయంత్రం గోదావరి-బనకచర్లపై ఎంపిలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశానికి సిఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ఎంపిలు, బిజెపి ఎంపిలు డికె అరుణ, రఘునందన్ రావు, బిఆర్ఎస్ ఎంపి రవిచంద్ర, ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. పోలవరం-బనకచర్ల విషయంలో ఎపి విభజన చట్టాన్ని ఉల్లంఘిస్తోందని అన్నారు. ఎపి రిపోర్టుపై స్పందించాలని కేంద్రం తమని అడిగిందని తెలిపారు. పూర్తిస్థాయి నివేదికను కేంద్రానికి సమర్పిస్తామని ఉత్తమ్ పేర్కొన్నారు. తను, సిఎం ఢిల్లీకి వెళ్లి రాష్ట్ర అభ్యంతరాలను తెలుపుతామని స్పష్టం చేశారు. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులకు పెద్ద దెబ్బ అని తెలిపారు. ఈ ప్రాజెక్టును పరిశీలించడం అంటే రాష్ట్ర హక్కులను కాలరాయడమే అని అన్నారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును తిరస్కరించాలని కేంద్రానికి స్పష్టంగా చెప్పామని వెల్లడించారు. గోదావరి ట్రైబ్యునల్ అవార్డును బనకచర్ల ప్రాజెక్టు ఉల్లంఘిస్తుందని.. తెలంగాణకు అనుకూలమైన ఇచ్చంపల్లిని ఎపి వ్యతిరేకించిదని మండిపడ్డారు.



అత్యవసరంగా పోలవరం ప్రాజెక్టు అథారిటీ సమావేశం ఏర్పాటు చేయాలని కోరామన్నారు. తెలంగాణ వాటా 968 టిఎంసిలలో కట్టుకొనే ప్రాజెక్టులను ఎపి వ్యతిరేకించిందని.. బనకచర్ల వల్ల మన వాటా జలాలకు కూడ భవిష్యత్తులో ఎదురుదెబ్బ తగులుతుందని అన్నారు. పూర్తయిన ప్రాజెక్టులకు అధిక కేటాయింపులను భవిష్యత్తులో ఎపి అడుగుతుందని పేర్కొన్నారు. దీనిపై కేంద్రానికి జనవరి 22న అభ్యంతరాలను చెప్పామన్నారు. అయితే ఎపి నుంచి డిపిఆర్ అందలేదని కేంద్రం సమాధానం ఇచ్చిందని తెలిపారు.

## సెటిల్‌మెంట్లకు అడ్డాలుగా పోలీస్ స్టేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పాడని తెలిపారు.ఆరోజు రాత్రికల్లా ఇంటికి తిరిగివచ్చిన తరువాత ఏమైందో గాని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం అందడంతో మంచి వైద్యం అందించాలని పార్టీ నేతలకు సూచించానని అన్నారు.విషం తాగిన కుంటయ్య కిడ్నీలు ఫెయిలయ్యాయని, దురదృష్టవశాత్తు మంచి కార్యకర్తను కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు. లోపల తుఫాన్ వంటి బాధలను దాచుకుని ప్రజల కోసం పనిచేసిన కుంటయ్య తనకు అన్యాయం జరుగుతోందని, తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని పోలీసులను ఆశ్రయిస్తే అతనిపైనే కేసు నమోదు చేయడం దారుణమని మండిపడ్డారు. పోలీసుల తీరుతో తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైన కుంటయ్య ఆత్మహత్యకు పాల్పడ్డాడని అన్నారు. పోలీసులు సివిల్ తగాదాల్లో జోక్యం చేసుకోవడం మంచిది కాదన్నారు. ప్రభుత్వం పోలీసుల తీరును అదుపులో పెట్టాలన్నారు. కుంటయ్య పెద్దకర్మ వరకు అయ్యే అన్ని ఖర్చులు పార్టీయే భరిస్తుందని అన్నారు. మృతుడి కుటుంబానికి అన్నిరకాలుగా తాము అండగా ఉంటామన్నారు. అతని ఇద్దరు పిల్లల చదువులు, పెళ్లిళ్లు అన్నీ పార్టీ చూసుకుంటుందని భరోసా ఇచ్చారు.మాజీ ఎంఎల్‌ఏ సుంకె రవిశంకర్, జడ్పి మాజీ ఛైర్మన్ తుల ఉమ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పాల్గొన్నారు.

## ఏకశిలానగర్ లేఅవుట్‌ను పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

/హైదరాబాద్, జూన్ 18: మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కొర్రెముల రెవెన్యూ పరిధిలోని ఏకశిలానగర్ లేఅవుట్‌ను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. పైసా పైసా జమచేసి పిల్లల భవిష్యత్ కోసం ఇంటి స్థలాలు కొనుగోలు చేస్తే.. స్థిరాస్తి వ్యాపారి వెంకటేశ్ అనే వ్యక్తి కబ్జాలకు పాల్పడుతున్నారంటూ పలువురు కమిషనర్ రంగనాథ్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన హైడ్రా కమిషనర్ ఏకశిలానగర్ లేఅవుట్‌ను పరిశీలించారు. ఇంటిస్థలం చుట్టూ ప్రహరీ నిర్మించుకున్నారని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. రెండ్రోజుల్లో ఇరువర్గాలతో భేటీ ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకుంటామని రంగనాథ్ పేర్కొన్నారు.

## సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ ఇవ్వడం కుదరదు

- ఎసిబికి లేఖ ద్వారా కెటిఆర్ స్పష్టీకరణ




/హైదరాబాద్, జూన్ 18: సెల్‌ఫోన్ అప్పగించాలన్న అంశంపై ఏసీబీ నోటీసుకు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ లేఖ ద్వారా సమాధానం పంపారు. తన వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించే ఈ చర్యను అంగీకరించేది లేదని తెలిపినట్లు సమాచారం. ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ విచారణ ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ ఇవ్వాలని ఏసీబీ అధికారులు ఆదేశించారు. సెల్‌ఫోన్ స్వాధీనం ప్రాథమిక హక్కులకు, వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తుందని, ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని కేటీఆర్

## ఇక ఫాస్టాగ్ పాస్‌లు రానున్నాయి

(మొదటి పేజీ తరువాయి)

ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ సిస్టమ్. ఇది రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ సాంకేతికతను ఉపయోగించి వాహనాల టోల్ రుసుములను ఆటోమేటిక్‌గా చెల్లించడానికి వీలు కల్పిస్తుంది. దీనిని వాహనం విండ్‌స్క్రీన్‌పై అటాచ్ చేసుకుంటారు. టోల్ ఎలాజాల వద్ద ఎక్కువ సేపు ఆగకుండా టోల్ చెల్లించడానికి అనుమతిస్తుంది. అయితే, ఈ ఇయర్ పాస్‌తో టోల్ ఎ÷-లాజాల వద్ద వేచి ఉండే సమయం తగ్గిపోతుంది. దీంతో ప్రయాణం మరింత సులభతరం అవుతుంది. అంతేకాకుండా ఆర్థికంగా కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

## ఫాస్టాగ్ పాస్‌ల ఆలోచన భేష్

(మొదటి పేజీ తరువాయి)

కలుగుతుందని పేర్కొన్నారు. వారికి సమయంతో పాటు భారం కూడా తగ్గుతుంద న్నారు. ఈ నిర్ణయం నితిన్ గడ్కరీకి మోదీ సారథ్యంలోని ప్రజా పాలన పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించిన విషయం తెలిసిందే. రూ.3 వేలు చెల్లించి ఈ పాస్ తీసుకోవాల్సి ఉంటుందని ఆయన 'ఎక్స్'లో చేసిన పోస్టును పవన్ రీట్వీట్ చేస్తూ పైవిధంగా స్పందించారు. అయితే కార్లు, జీపులు, వ్యాన్లు వంటి నాన్- కమర్షియల్ వాహనాలకు వర్తించేలా కేంద్రం ప్రకటించిన ఈ పాస్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. పలు నిబంధనలు ఉండే అవకాశముంది.

## బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణ

- హైదరాబాద్ అనుకూలమనన్న సిఎం రేవంత్

/హైదరాబాద్, జూన్ 18: హైదరాబాద్ లో బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను విస్తరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్, బెంగుళూరు డిఫెన్స్ కారిడార్ ఏర్పాటు చేసేందుకు అనుకూలమైనవని రేవంత్ వివరించారు. ఇప్పటికే హైదరాబాద్ లో డిఫెన్స్ కు సంబంధించి వివిధ సంస్థలు ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. బ్రహ్మోస్ ఏరోస్పేస్ ఎండీ / సీఈవో డా, జైతీర్థ్ ఆర్. జోషి, బ్రహ్మోస్ హైదరాబాద్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ సూరంపూడి సాంబశివ ప్రసాద్, డీఆర్‌డీఎల్ డైరెక్టర్ జీ.ఏ. శ్రీనివాస మూర్తి, తదితరులు సీఎంతో భేటీ అయ్యారు. దేశంలో పెట్టుబడులకు



తెలంగాణ అనుకూల ప్రదేశమని చెప్పారు.బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణకు తెలంగాణ, హైదరాబాద్‌ను ఎంచుకోవాలని, ప్రభుత్వం వైపు నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. సీఎం వాదనలపై బ్రహ్మోస్ ఏరోస్పేస్ బృందం సానుకూల ంగా స్పందించింది. ఈ భేటీలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

# థాయిలాండ్‌కు ఉన్న కనీస జ్ఞానం కూడా రేవంత్ రెడ్డికి లేకపాయె : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరోసారి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఫార్ములా ఈ రేసింగ్ కేసుపై ఆర్ఎస్పీ మరోసారి స్పందించారు. ఈ కేసులో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టడాన్ని మరోసారి తప్పుబట్టారు. పక్కన ఉన్న థాయిలాండ్‌కు ఉన్న కనీస జ్ఞానం కూడా తెలంగాణ కాంగ్రెస్‌కు, సీఎం రేవంత్ రెడ్డికి లేకపాయె అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. థాయిలాండ్ దేశం 1.2 బిలియన్ డాలర్లు ఖర్చు పెట్టి ఫార్ములా-1 రేసు తమ దేశానికి తెచ్చుకుంటున్నారు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. మాజీ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ మీకన్నా 50 సంవత్సరాలు ముందర ఆలోచించారు అని ఇప్పుడైనా మీ చిన్న బుర్రలకు అర్థం ఐతదనుకుంటా. మీ దుష్ట పాలన ఎప్పుడు అంతమైతదా అని తెలంగాణ వేయి కళ్లతో ఎదురుచూస్తున్నది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

# వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి : డాక్టర్ నగేశ్‌నాయక్



**అర్వపల్లి, జూన్ 18 :** పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూర్యాపేట జిల్లా అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు భూక్య నగేశ్‌నాయక్ సిబ్బందికి సూచించారు. నీళ్ల విరేచనాల నియంత్రణపై మండల స్థాయి అధికారుల టాస్క్ ఫోర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆశ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి 0 నుండి 5 సంవత్సరాల మధ్య పిల్లలు ఎవరైనా డైయేరియా బారిన పడితే వారిని గుర్తించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. అలాగే తల్లి పాల ప్రాముఖ్యత గురించి ఆశ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీకాంత్, మండల అభివృద్ధి అధికారి గోపి, మండల విద్యాధికారి బాలు నాయక్, సీహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్, సూపర్‌వైజర్ లలిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత పాల్గొన్నారు.

# ఎలాంటి క్షుద్ర పూజలు జరగడం లేదు : ఎస్ఐ ప్రవీణ్ కుమార్




**కాసిపేట :** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలో ఎలాంటి క్షుద్ర పూజలు జరగలేదని, క్షుద్రపూజలపై వస్తున్న పుకార్లు నమ్మవద్దని కాసిపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇటీవల కాలంలో కాసిపేట మండల కేంద్రంలో ఇళ్ల ముందు నిమ్మకాయలు, పసుపు, కుంకుమ, ముగ్గులు వేసి మంత్రాలు చేసినట్లు పెట్టడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఈ మేరకు ప్రజలు ఎవరు కూడా ఇలాంటి మూఢనమ్మకాలను నమ్మవద్దన్నారు. ఎవరైనా రాత్రి పూట మీ ప్రాంతంలో అనుమానస్పదంగా తిరుగుతున్నట్లయితే ఇలాంటివి చేస్తున్న వారు మీకు ఎవరైనా తెలిసినట్లయితే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని లేదా 100 నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. వారిపై కఠినమైన చర్య తీసుకుంటామని పేర్కొన్నారు. గ్రామల్లో పోలీస్ కళా బృందంతో అవగాహనా కల్పిస్తామన్నారు. మూఢ నమ్మకాలతో మానసిక, శారీరక, రుగ్మతలకు గురి కాకుండా ప్రజలలో చైతన్యం తీసుకువస్తున్నామని చెప్పారు.

# ఢిల్లీకి వెళ్లే సీఎంలలో రేవంత్ రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయం : ఎమ్మెల్సీ కవిత




**హైదరాబాద్ :** ఢిల్లీకి వెళ్లే ముఖ్యమంత్రుల్లో రేవంత్ రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయం అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. అనేక సార్లు ఢిల్లీకి వెళ్లినా ప్రధాని మోదీతో రేవంత్ రెడ్డి బీసీ బిల్లుపై చర్చించలేదు అని కవిత పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఇవాళ కవిత మీడియాతో మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలకు వెళ్తే గ్రామ గ్రామాన వందలాది నామినేషన్లు వేపిస్తాం. ప్రతీ వార్డులో, పంచాయతీల్లో వందలాది బీసీ బిల్లు ఆమోదానికి రేవంత్ రెడ్డి కృషి చేయడం లేదు. బీసీ బిల్లు కోసం తెలంగాణ వికసిత్ యాత్ర పేరిట బీజేపీ యాత్ర చేస్తామనడం విడ్డూరంగా ఉంది. బీసీ బిల్లుకు మద్ధతివ్వకుండా ఎన్ని యాత్రలు చేసినా జూలై పిలుపునిచ్చాం. జూలై 16, 17, 18 తేదీల్లో వేసుకోండి. రైల్ రోకో కార్యక్రమానికి ఆయా కుల సంఘాల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. ఎస్సీ, ఎస్టీ సంఘాలు కూడా తెలంగాణ జాగృతి ఉద్యమానికి మద్ధతిస్తున్నాయని కవిత తెలిపారు. గోదావరి జలాలపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నిమ్మల రామానాయుడు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వృధా అవుతున్న గోదావరి నీటిని మన పొలాలకు మళ్లించుకోవాలన్నది కేసీఆర్ ఆలోచన. తుపాకులగూడెం వద్ద నుంచే నదుల అనుసంధాన లింకేజ్ పాయింట్ ఉండాలని కేసీఆర్ వాదించారు. దీని వల్ల తెలంగాణలోని 6 జిల్లాలకు గోదావరి నీరు పుష్కలంగా లభించే అవకాశం ఉంటుంది. పోలవరం నుంచి లింకేజీ ప్రతిపాదనను గతంలోనే జగన్ ప్రతిపాదిస్తే కేసీఆర్ వ్యతిరేకించారు. చంద్రబాబు ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్నారు కాబట్టి తెలివిగా గోదావరి - పెన్నా అనుసంధానమని చెప్పి కేంద్రం నుంచి నిధులు తెచ్చుకుంటున్నారు. కానీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లైట్ మోడ్ సీఎంగా ఢిల్లీకి పోవడం రావడం తప్పా కనీసం కేంద్రం నుంచి నిధులు తెచ్చుకోవడం లేదు. బనకచర్ల ప్రాజెక్టుపై రేవంత్ రెడ్డి లాలూచి ఏమిటో చెప్పాలి.? . గతంలో చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా లేఖలు రాశారు. కోర్టులో కూడా పిటిషన్లు దాఖలు చేశారు. పెంచుకొనివ్వలేదు. నల్లమల పులినని జలదోపిడిని నివారించే విషయంలో పేపర్ టైగర్‌గా మిగిలిపోయారు. బొల్లపల్లిలో 150 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించే రిజర్వాయర్ వల్ల నల్లమల అడవి మునిగిపోయే ప్రమాదం ఉంది. దీనిపై తెలంగాణ జాగృతి తరపున కోర్టులను ఆశ్రయిస్తా. ముఖ్యమంత్రికి సవాలు చేస్తున్నా%ొా% మీరు నిజంగా నల్లమల పులి అడ్డుకోండి. అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఎందుకు కేంద్రాన్ని అడగడం లేదు. తక్షణమే చేయాలని కేంద్రాన్ని సీఎం డిమాండ్ చేయాలి. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎన్ని లేఖలు రాసినా ప్రాజెక్టు ఆగదు. ప్రాజెక్టు ఆగాలంటే ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వం లొల్లి పెట్టాలి అని కవిత సూచించారు ఆపరేషన్ కగార్‌ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆపాలి. ప్రభుత్వాలు ఈ మారణకాండను ఆపాలి.. మావోయిస్టులతో చర్చలు జరపాలి. ఎన్‌కౌంటర్‌లో చెందిన గాజర్ల రవి మృతి పట్ల ఎమ్మెల్సీ కవిత సంతాపం తెలిపారు.

# సబ్ డివిజన్ అసాంఘిక కార్యకలాపాలు అరికట్టాలి

## సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ

**టుడే తెలంగాణ కోదాడ :** మండలం లో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు బుధవారం మండల కేంద్రం లో పోలీస్ స్టేషన్లో తనిఖీలలో భాగంగా బుధవారం జిల్లా ఎస్పీ నరసింహ మోతె పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ డైరీ, రిషప్షెన్ రిజిష్టర్ ని తనిఖీ చేసి మండల పరిధిలో తరచుగా నమోదవుతున్న నేరాలు, పిర్యాదుల తీరుతెన్నులు, కేసుల స్థితిగతులు మొదలగు అంశాలను పరిశీలించారు. పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని పారదర్శకంగా పని చేయాలని, బాధితులకు సత్వర సేవలందించాలని ఆదేశించారు, నాణ్యమైన వేగవంతమైన దర్యాప్తు చేయాలని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. గ్రామ రిజిస్టర్లు, హిస్టరీ షీట్స్, రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్ ను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని అన్నారు. బ్లూ కొట్ విధులు, పెట్రో కార్ విధులు ప్రధానమైనవి సంఘటన స్థలాన్ని త్వరగా చేరుకుని ప్రాథమికంగా బాధితులకు బరోసా కల్పించాలి సూచించారు. కేసులు పెండింగ్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తెలియ జేశారు జట్టుగా పనిచేస్తూ లక్ష్యంతో ముందుకెళ్తే పోలీసు అనుకున్న విజయాలను సాధించవచ్చునని తెలిపారు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కమ్యూనిటీ కార్యక్రమాల ద్వారా సామాజిక రుగ్మతలు,



అసాంఘిక చర్యలు లాంటి అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు బెట్టింగులు, జూదం లాంటివి లేకుండా చూడాలని కోరారు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని. జాతీయ రహదారి వెంట భద్రతను బలోపేతం చేసి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు
ప్రజలు అత్యాశకు పోవద్దని సైబర్ మోసాల బారిన పడుద్దనిఎది ఊరికే రాదు అని గ్రహించాలని అపరిచితులు ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు అడిగిన, బహుమతులు, తక్కువ వడ్డీ రుణాలు, ప్రభుత్వ పథకాలు అంటూ ఆశ చూపితే సైబర్ మోసగాడు అని గుర్తించాలని సూచించారు ప్రయాణ సమయంలో జాగ్రతగా ఉండాలి మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని నిర్లక్ష్యంగా ఉండవద్దని, పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని వ్యవసాయ పనులకు వాహనాలను నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, మోతె పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ ద్వారా అత్యధిక లాభాలు

- వరికి ప్రత్యామ్నాయ పంటలు పై రైతులు శ్రద్ధ పెట్టాలి
- సమీకృత వ్యవసాయ సాగు పద్ధతిని పరిశీలించిన
- సూర్యాపేట:జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





**టుడే తెలంగాణ సూర్యాపేట:** ఆయిల్ పామ్ సాగు చేయటం ద్వారా అత్యధిక లాభాలు పొందవచ్చు అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారంజిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చివ్వెంల మండలము బి.చందుపట్ల గ్రామం లో గల మార్కాల వెంకట రెడ్డి ఆయిల్ పామ్ తోటను సందర్శించారు. ఈ సంధర్భంగా ఆయిల్ పామ్ సాగు వివరాలను, వారి క్షేత్రం లొ ఆయిల్ పామ్ తో పాటు మామిడి, కొబ్బరి, అన్నీ రకాల పండ్లు, నాటు కోళ్ళు మరియు గొర్రెల లను సమీకృత పద్దతిలో సాగు విధానం గురించి రైతు నుండి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఆయిల్ పామ్ సాగులో తీసుకోవాలిసిన యాజమాన్యంపై పలు సూచనలు చేశారు. జిల్లా లో ఆయిల్ పామ్ గెలల కోతలు ప్రారంభమైనందున ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకై అంధిస్తున్న ప్రోత్సాహకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయిల్ పామ్ ను సాగు చేయవలసిందిగా జిల్లా రైతులకు కలెక్టర్ సూచించారు.
సూర్యాపేట జిల్లాలో నాలుగేండ్ల క్రితం సాగు చేసిన ఆయిల్ పామ్ పంట చేతికి వస్తుండడం అలాగే గెలల ధర భారీగా పెరగడంతో రైతుల్లో నూతన ఉత్సాహం నెలకొంటోందని ఇన్నాళ్లు ఎప్పుడో నాలుగేళ్ళకి వచ్చే పంట కోసం ఇప్పటినుండే కష్టపడి సాగు చేయాలనుకున్న రైతులు కూడా ఇప్పుడు ఆయిల్ పామ్ ను సాగు చేసేందుకు మొగ్గు చూపుతున్నారని దీంతో జిల్లాలో సాగు పెరుగుతున్నదని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 4885 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు అవుతుందని ఆయిల్ పామ్ పథకంలో పెట్టిన టార్గెట్ లో ఇప్పటి వరకు సుమారు 400 ఎకరాల్లో తాజాగా పంట చేతికి వస్తుండడంతో పంటను చూసిన ఇతర రైతులు ఆయిల్ పామ్ సాగుకు ఆకర్షితులవుతున్నారని అన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిం చేందుకు పలు చర్యలు తీసుకుంటోందని దిగుబడి వచ్చేంత వరకు అంతర పంటల సాగుతో అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. వరి, పత్తి పంటలతో పోల్చితే రైతులు తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమతో మంచి లాభాలు సాధించే అవకాశం ఉందని దీంతో గత నాలుగేండ్లుగా జిల్లాలో ఆయిల్ పామ్ గణ నీయంగా పెరుగుతోందనిఆయిల్ పామ్ మొక్కలను ఒకసారి నాటితే 30 ఏండ్ల వరకు దిగుబడి వస్తుందని నాటిన నాలుగో యేడు నుంచి పంట చేతికి వస్తుందని మొదటి నాలుగేండ్ల వరకు ప్రభుత్వమే నిర్వహణ ఖర్చులు భరిస్తున్నదని కలెక్టర్ అన్నారు. మొదటి మూడేండ్లు మొక్కజొన్న, పత్తి, వేరుశనగ లాంటి పంటలను అంతర పంటగా సాగు వేసుకోవ చ్చని నాలుగోయేడు నుంచి పంట ఎకరాకు కనీసం 8-10 టన్నులకు తక్కువ కాకుండా దిగుబడి వస్తుందని చెట్టు పెరిగే కొద్దీ మెలకువలు పాటిస్తూ 15 నుంచి 20 టన్నుల వరకు దిగుబడి రాబట్టవచ్చని తెలిపారు.
ఆయిల్ పామ్ కు ప్రోత్సాహం..వరి, ఇతర సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా రైతులకు లాభాలు తెచ్చిపెట్టే ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని అన్నారు. నూనె వినియోగానికి తగినట్టు పంట లేకపోవడంతో ఏటా దిగుమతి చేసుకోవాల్సి వస్తుంది కాబట్టి ఫలితంగా ఆదాయం కోల్పోవడంతో పాటు అధిక ధరలకు నూనెలను కొనుగోలు చేయాల్సి వస్తున్నదని దీనిని నివారించేందుకు ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగుకు సబ్సిడీలు, ప్రోత్సాహకాలు అందించేందుకు రాష్ట్రంలో 2020-21 నుంచి ఆయిల్ పామ్ మిషన్ కొనసాగుతోందని అన్నారు. రైతులకు రాయితీలు ఇచ్చి సాగును ప్రోత్సహిస్తున్నారని ఆయిల్ పామ్ సాగుచేసే రైతులకు మొదటి నాలుగేండ్లలో అంతర పంటల సాగుకు, కలుపు తీయడానికి, ఇతర నిర్వహణ ఖర్చుల కోసం ప్రభుత్వం ఎకరానికి రూ.4,200 ఆర్థిక సాయం చేయటం జరుగుతుందని మార్కెట్ లో రూ.193 నుంచి రూ.200 ఉండే ఆయిల్ పామ్ మొక్కలను సబ్సిడీతో రూ.20కే రైతులకు అందిస్తోందని అలాగే డ్రిప్ సౌకర్యం కల్పించేందుకు యూనిట్ ఖర్చులో ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, బీసీలకు 90 శాతం, ఇతరులకు 80 శాతం సబ్సిడీగా అందిస్తోందని ఒక ఏకరానికి మొత్తం రాయితీ గా రూ. 50,918/- ప్రభుత్వం అంధిస్తున్నదని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. తుంగతుర్తి మండలం కేశవపురం గ్రామానికి చెందిన శివారులో తూము వెంకన్న, తూము సత్యనారాయణ 14 ఎకరాల విస్తీర్ణంలో గత మూడు సంవత్సరాల క్రితం ఆయిల్ ఫామ్ సాగు చేయగా మొదటి కోతను 13.06.2025 న కోశారని పంటను తుంగతుర్తి మండల కేంద్రంలో పతాంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ వారు ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో రైతు నేరుగా విక్రయించాడని మొదటి కోత లోనే పది టన్నులు దిగిబడి రావడంతొ రైతులు సంతోషంగా ఉన్నారని ప్రస్తుతం టన్ను ధర 18 వేల 748 రూపాయలు ఉండగా పది టన్నులకు గాను ఆ రైతుకు లక్ష 87 వేల రూపాయలు రావడంతొ ఆనంద పడుతున్నారని అధికారులు కలెక్టర్ కి వివరించారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ సంతోష్ కుమార్, ఉద్యానవన డివిజన్ అధికారిణి స్వాతి, మండల ఉద్యానవన అధికారి మహేష్, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు , పతంజలి కంపెనీ ప్రతినిధులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల డొల్లతనం ప్రజలకు వివరించాలి : సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జూన్ 18) :** కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల డొల్లతనం ప్రజలకు వివరించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఉమ్మడి పెబ్బేరు మండలం ముఖ్యనాయకులకు దిశానిర్దేశం చేశారు. బుధవారం ఆయన స్వగృహంలో పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ నాయకులు సిద్ధంగా ఉండాలని, కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత విధానాల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులను ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యవహరించాల్సిన వ్యూహాత్మక విధానాలు, ఆయా గ్రామాల నాయకులను పలకరిస్తూ ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకొని అనుసరించాల్సిన వ్యూహాలను వివరించారు. నమ్మక ద్రోహులకు పార్టీలో స్థానం లేదని, ఐకమత్యంగా ఉండి పార్టీ విజయానికి కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, మండల అధ్యక్షులు వనం.రాములు, వెంకటస్వామి, కర్రెస్వామి, రంగాపురం. కృష్ణారె డ్డి, పెద్దింటి.వెంకటేష్, దిలీప్ రెడ్డి, జగన్నాథం నాయుడు, పృథ్వీ నాథ్, ఎం.రాజశేఖర్, మాధవ్ రెడ్డి, సత్యారెడ్డి, ఎల్లారెడ్డి, యాం ర్ల.ఆనంద్, వడ్డే.ఈశ్వర్, గోవిందు నాయుడు, వడ్డే.రమేష్, పరమేశ్ నాయి, చిట్యాల.రాము మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# రాజోలి రైతులకు కూడా సంకెళ్లు.. బేడీలతో కోర్టుకు అన్నదాతలు





**మహబూబ్‌నగర్ :** అన్నదాతలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతూనే ఉంది. లగచర్ల రైతులకు బేడీలు వేసినట్టే.. రాజోలి రైతులకు కూడా సంకెళ్లు వేశారు. రైతన్నల పట్ల రేవంత్ సర్కార్ క్రూరంగా ప్రవర్తిస్తున్నారు. మహబూబ్‌నగర్ జైలు నుంచి అలంపూర్ కోర్టుకు రైతులకు బేడీలు వేసి తరలించారు. ఈ దృశ్యాలు మీడియాకు చిక్కాయి. ప్రస్తుతం ఆ వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. పోలీసుల తీరును ఎండగడుతున్నారు ఉమ్మడి పాలమూరు జిల్లా రైతులు. పెద్ద ధన్వాడలో ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా ఆందోళన చేసిన 12 మంది అన్నదాతలపై పోలీసులు కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. ఇవాళ రిమాండ్ ముగియడంతో.. వారిని మహబూబ్‌నగర్ కోర్టు నుంచి అలంపూర్ కోర్టులో హాజరు పరిచేందుకు పోలీసులు తీసుకెళ్లారు. అయితే రాజోలి రైతులకు సంకెళ్లు వేసి అలంపూర్ కోర్టులో హాజరు పరచడం.. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. నేరస్తుల లాగా రైతులకు బేడీలు వేసి కోర్టులో హాజరుపరచడాన్ని అన్నదాతలు తప్పుబడుతున్నారు. ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా పోరాడి జైలుకు వెళ్లిన 12మంది రైతులకు నిన్ననే బెయిల్ మంజూరైంది. జోగుళాంబ గద్వాల జిల్లా రాజోళి మండలం పెద్ద ధన్వాడ శివారులో ఇథనాల్ కంపెనీ ఏర్పాటు చేయొద్దని పోరాటం చేసిన ఘటనలో 12 మంది రైతులను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈనెల 4న జైలుకెళ్లిన వీరికి 14 రోజుల తర్వాత కండీషన్ బెయిల్ మంజూరైంది. బెయిల్ వచ్చాక కూడా రైతులకు బేడీలు వేయడం ఎంతవరకు సమంజసం అని బీఆర్ఎస్ నేతలు మండి పడుతున్నారు.

TO-DAY TELANGANA టుడే తెలంగాణ

# ఫ్లైవోవర్ పైనుంచి పడిన మామిడి కాయల వ్యాన్.. నలుగురు దుర్మరణం



**ఉత్తరప్రదేశ్** మార్నింగ్ వాక్ కోసం వచ్చినవాళ్లు ఫ్లైవోవర్ కింద నడుస్తున్నారు. తెల్లవారడంతో ఫ్లైవోవర్‌పైన అప్పుడప్పుడే వాహనాల రద్దీ పెరుగుతోంది. ఈ క్రమంలో మామిడి కాయలలోడుతో వచ్చిన ఓ వ్యాన్ అదుపుతప్పి ఫ్లైవోవర్ పైనుంచి దూసుకెళ్లి కింద మార్నింగ్ వాక్ చేస్తున్న వాళ్లపై పడింది. ఈ ప్రమాదంలో నలుగురు దుర్మరణం పాలయ్యారు. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు .ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఆగ్రా పోలీస్‌స్టేషన్ ఏరియాలోని షాద్రా ఫ్లైవోవర్ దగ్గర ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందిన వెంటనే ఆగ్రా పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించారు. ప్రమాద మృతుల్లో ముగ్గురు మార్నింగ్ వాకర్స్ కాగా, ఒకరు వ్యాన్ డ్రైవర్ అని పోలీసులు తెలిపారు. వ్యాన్‌లో ఉన్న హెల్పర్ తీవ్ర గాయాలతో చికిత్స పొందుతు న్నాడని చెప్పారు.

# బకాయిలు చెల్లించాలని బడికి తాళం వేసి నిరసన

**దండేపల్లి :** తాను పాఠశాలలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ పాఠశాల మాజీ ఎస్ఎంసీ చైర్మన్ గడికొప్పుల విజయ భర్త తిరుపతి పాఠశాల ప్రవేశ ద్వారం వద్ద గేటుకు తాళం వేసి నిరసన తెలిపారు. ఈ ఘటన మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం వెల్గనూరు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గుత్తేదారు, మాజీ ఎస్ఎంసి చైర్మన్ గడికొప్పుల విజయ వెల్గనూరు ఉన్నత పాఠశాల మన ఊరు- మన బడి పథకంలో పాటు ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో భాగంగా నూతన డైనింగ్ హాల్, టాయిలెట్స్, వాటర్ సంపు, విద్యుత్ మరమ్మతు, ప్రహరీ పనులు చేపట్టారు.దీనికోసం సుమారు రూ. 28 లక్షల ఖర్చు చేశానని కేవలం రూ.5 లక్షల బిల్లు మాత్రమే వచ్చిందని, ఇంకా 23 లక్షల బిల్లులు రావాల్సి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు విడుదల చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని, చేసేదేమీ లేక పాఠశాల గేటుకు తాళం వేసి ఆందోళన చేపట్టినట్లు తెలిపారు. ఈ సమయంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు గేటు బయట నిరీక్షించాల్సి వచ్చింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ తహసీనుద్దీన్ అక్కడికి చేరుకొని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో వారు



ఆందోళన విరమించారు.అనంతరం పాఠశాల యధావిధిగా కొనసాగింది.ఈ సందర్భంగా బీఆర్ఎస్- కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం, తోపులాట నెలకొంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పనులకు బిల్లులు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కాలయాపన చేస్తుందని, బిల్లులు పెండింగ్‌లో ఉంచుతుందని మండిపడ్డారు. అనంతరం ఎస్ఎంసీ చైర్మన్ విజయ మాట్లాడుతూ రూ.28 లక్షల పనులు అప్పులు తీసుకొచ్చి చేశానని, వడ్డీలు కట్టలేక పోతున్నానని వాపోయింది. అప్పు పత్రాలు చూయిస్తూ కన్నీటి పర్యంతమైంది. జిల్లా కలెక్టర్ తో సహా సంబంధిత అధికారులకు కలిసినా సమస్య పరిష్కారం కాలేదని వాపోయింది. ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోతే చావే శరణ్యమని వాపోయింది.

# అపహరించిన గ్రామస్తులను విడుదల చేసిన మావోయిస్టులు



**కొత్తగూడెం ప్రగతి మైదాన్, జూన్ 18 :** ఇన్‌ఫార్మర్ నెపంతో ముగ్గురిని హతమార్చి, 12 మందిని మావోయిస్టులు అపహరించిన సంగతి తెలిసిందే. అపహరించిన 12 మంది గ్రామస్తులను ఇవాళ ఉదయం విడుదల చేశారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని పెద్దకొర్మ గ్రామంలో లొంగిపోయిన మావోయిస్టు దినేష్ మడివి బంధువులైన ముగ్గురిని మంగళవారం సాయంత్రం పోలీస్ ఇన్‌ఫార్మర్ నెపంతో హత్య చేశారు. పెద్దకొర్మ గ్రామానికి చెందిన 12 మందిని మావోయిస్టులు అపహరించారు. ఇదిలా ఉండగా మావోయిస్టులు అపహరించుకు వెళ్ళిన గ్రామస్తులని బుధవారం ఉదయం విడుదల చేసినట్లుగా తెలిసింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీస్ అధికారులు ధ్రువపరచాల్సి ఉంది

# రామేశ్వరంలో.. ఆలయ ముట్టడికి భక్తుల యత్నం

**చెన్నై:** రామేశ్వరంఆలయం వద్ద స్థానికులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, కార్యకర్తలు ఆలయ ముట్టడికి దిగారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామేశ్వరం రామనాథస్వామి ఆలయానికిరోజూ దేశం నలుమూలల నుండి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడంతో స్థానికులు ఆ ఆలయంలో సులువుగా దైవదర్శనం చేయలేకపోతున్నారు. ఈ కారణంగా కొన్ని దశాబ్దాలకు పూర్వమే రామేశ్వరం ఆలయంలో స్థానికులకు ప్రాధాన్యం కల్పించే వారి కోసం ప్రత్యేకంగా క్యూలైన్ ఉండేది.ఆ క్యూలైన్‌లో వెళ్ళి స్థానికులు సులువుగా దర్శనం చేసుకునేవారు. ఈ నేపథ్యంలో ఆ ఆలయానికి డిప్యూటీ కమిషనర్ చెల్లదురై బాధ్యతలు చేపట్టినప్పటి నుండి స్థానికుల క్యూలైన్ తొలగించారు. స్థానికులు ధర్మదర్శనం (సర్వదర్శనం) క్యూలైన్‌లోనే రావాలని ఉత్తర్వు జారీ చేశారు. దీంతో ఆలయ నిర్వాహకులపై స్థానికులు, రాజకీయ పార్టీల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వివాదాన్ని పరిష్కరించేందుక



ముట్టడించేందుకుఇటీవల రాజీ చర్చలు కూడా జరిగాయి. కానీ ఆలయ అధికారులు గతంలా ప్రత్యేక క్యూలైన్‌లో స్థానికులను అనుమతించే ప్రసక్తే లేదంటూ ప్రకటించారు.ఈ నిర్ణయాన్ని ఖండిస్తూ మంగళవారం ఉదయం రామేశ్వరం నగరంలోని ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆలయాన్ని ముట్టడించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ విషయం ముందుగానే తెలుసుకున్న పోలీసులు ఆలయం చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల ప్రాంతంలో వేల సంఖ్యలో స్థానికులు ఆలయ ప్రధాన ప్రవేశ ద్వారం వైపు దూసుకొచ్చారు. ఆ సందర్భంగా పోలీసులకు, స్థానికులకు మధ్య తొక్కిసలాట జరిగింది. అదే సమయంలో స్థానికులు పోలీసులకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ ప్రదర్శన కారణంగా ఆలయం వద్ద సంఖ్యలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి.

# గద్వాలలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అరెస్ట్

**గద్వాల, జూన్ 18 :** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల పరిధిలోని పెద్ద ధన్వాడ గ్రామానికి వెళ్తున్న పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మన్, ప్రధాన కార్యదర్శి నారాయణరావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎండీ సుభాన్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కా బాలయ్య, వెంకటేశ్‌లను బుధవారం ఉదయం 11 గంటల సమయంలో ఎర్రవల్లి చౌరస్తాలో అక్రమంగా అరెస్టు చేశారు. అనంతరం ఇటిక్యాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు చేసిన పౌర హక్కుల సంఘం నేతలను వెంటనే విడుదల చేయాలని ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్ డిమాండ్ చేశారు.పెద్ద ధన్వాడలో ఇథనాల్ కంపెనీని



వ్యతిరేకిస్తున్న రైతులకు మద్దతు తెలిపేందుకు వెళ్తున్న పౌర హక్కుల సంఘం నేతలను అడ్డుకోవడం దుర్మార్గం అని మండిపడ్డారు. ఈ అక్రమ అరెస్టులను ప్రజా సంఘాలు, విద్యార్థి, కార్మికకర్షక,మేధావులు ఖండించాలని అన్నారు.

# తమిళనాడు ఏడీజీపీ సస్పెన్షన్.. సుప్రీంకోర్టు సీరియస్ కామెంట్స్

**తమిళనాడు** రాష్ట్రం తిరువళ్లూరు ( జిల్లా కళంబాక్కంకు సంబంధించిన ఓ ప్రేమ వ్యవహారంలో యువకుడి కిడ్నాప్ తీవ్ర దుమారానికి దారితీసింది. ఈ కేసులో మద్రాస్ హైకోర్టు ఆదేశాల మేరకు ఏడీజీపీ జయరామ్ ను అరెస్టు చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయనను విధుల నుంచి సస్పెండ్ చేసింది.దీనిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఓ సీనియర్ పోలీసు అధికారి విచారణలో పాల్గొన్నందుకు ఆయనను ఎలా సస్పెండ్ చేస్తారంటూ తమిళనాడు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఆయనను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించింది. వివరాల్లోకి వెళ్తే.. కళంబాక్కంకు చెందిన ఓ యువకుడు ఇటీవల తేనికి చెందిన యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు.కొన్ని రోజుల తర్వాత ఆ యువకుడి 16 ఏళ్ల సోదరుడు కిడ్నాప్ అయ్యాడు. ఈ కిడ్నాప్ వ్యవహారంలో ఏడీజీపీ జయరామ్‌కు సంబంధం ఉందని ఆరోపణలు వచ్చాయి. ఈ కేసుకు సంబంధించి ఇటీవల విచారణ జరిపిన మద్రాస్ హైకోర్టు



ఏడీజీపీని అరెస్టు చేయాలని ఆదేశాలు ఇచ్చింది. దాంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు.ఈ క్రమంలో ఏడీజీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అరెస్టైన వారు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఏడీజీపీ హోదాలో ఉన్న తనను అరెస్టు చేశారని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తమిళనాడు ప్రభుత్వ కౌన్సిల్ వాదనలు వినిపించారు.ఏడీజీపీని కస్టడీలోకి తీసుకుని విచారణ అనంతరం మంగళవారం సాయంత్రమే విడుదల చేశామని ఆయన సుప్రీంకోర్టుకు తెలిపారు. అయితే తనను పోలీసులు విడుదల చేసినప్పటికీ ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసిందని ఏడీజీపీ వాదించారు. దాంతో సుప్రీం ధర్మాసనం అసహనం వ్యక్తంచేసింది. ఆయనొక సీనియర్ పోలీసు అధికారి అని, ఆయయను సస్పెన్షన్‌లో పెట్టాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించింది.ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ఆశ్చర్యం కలిగించాయని వ్యాఖ్యానించింది. ఆ ఉత్తర్వులు నిరుత్సాహ పరిచేలా ఉన్నాయని కోర్టు ఆగ్రహించింది. గురువారం నాటికి ఏడీజీపీపై సస్పెన్షన్‌ను రద్దు చేసి.. ఆ సమాచారాన్ని న్యాయస్థానానికి తెలియజేయాలని ఆదేశించింది.

## విమాన ప్రమాదం నుంచి బతికిన రమేష్ డిశ్చార్జ్..

# సోదరుడి అంత్యక్రియలకు హాజరు



**అహ్మదాబాద్:** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జూన్ 12న జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఒకే ఒక్క ప్రయాణికుడు విశ్వాస్ కుమార్ రమేష్ గాయాల నుంచి కోలుకున్నాడు. దీంతో అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్ నుంచి అతడ్ని డిశ్చార్జ్ చేశారు. అదే విమాన ప్రమాదంలో మరణించిన రమేష్ సోదరుడు అజయ్ మృతదేహాన్ని డీఎన్ఏ టెస్ట్ ద్వారా గుర్తించారు. లండన్ నుంచి గుజరాత్ చేరుకున్న రమేష్ కుటుంబానికి అప్పగించారు. బుధవారం డయ్యూలో అతడి సోదరుడి మృతదేహానికి అంత్యక్రియలు జరిగాయి. గాయాల నుంచి కోలుకున్న రమేష్ ఇందులో పాల్గొన్నాడు. సోదరుడి పాడె కూడా మోశాడు.కాగా, బ్రిటన్ పౌరసత్వం ఉన్న విశ్వాస్ కుమార్ రమేష్, జూన్ 12న లండన్ వెళ్లేందుకు సోదరుడు అజయ్‌తో కలిసి ఎయిర్ ఇండియా విమానంలో ప్రయాణించాడు. అయితే అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి టేకాఫ్ అయిన ఆ విమానం కొన్ని క్షణాల్లోనే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కూలి పేలిపోయింది.మరోవైపు ఎమర్జెన్సీ డోర్‌కు దగ్గరగా 11ఏ సీటులో ఉన్న విశ్వాస్ కుమార్ రమేష్ ఒక్కడే అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డాడు. అతడి సోదరుడు అజయ్‌తోపాటు ఆ విమానంలోని మిగతా 229 మంది ప్రయాణికులు,అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్ నుంచి అతడ్ని డిశ్చార్జ్ చేశారు. అదే విమాన ప్రమాదంలో మరణించిన రమేష్ సోదరుడు అజయ్ మృతదేహాన్ని డీఎన్ఏ టెస్ట్ ద్వారా గుర్తించారు. 12 మంది సిబ్బందితోపాటు కొందరు మెడికల్ స్టూడెంట్స్, ఇతరులతో సహా 270 మంది మరణించగా పలువురు గాయపడ్డారు.బుధవారం డయ్యూలో అతడి సోదరుడి మృతదేహానికి అంత్యక్రియలు జరిగాయి. గాయాల నుంచి కోలుకున్న రమేష్ ఇందులో పాల్గొన్నాడు. సోదరుడి పాడె కూడా మోశాడు.కాగా, బ్రిటన్ పౌరసత్వం ఉన్న విశ్వాస్ కుమార్ రమేష్, జూన్ 12న లండన్ వెళ్లేందుకు సోదరుడు అజయ్‌తో కలిసి ఎయిర్ ఇండియా విమానంలో ప్రయాణించాడు. అయితే అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి టేకాఫ్ అయిన మంటల్లో సజీవ దహనమైన మృతులను డీఎన్ఏ పరీక్షల ద్వారా గుర్తించి వారి కుటుంబాలకు అప్పగిస్తున్నారు.

# మూత్రానికి వెళ్లొస్తానని చెప్పి రూ.22 లక్షల గోల్డ్ లోన్ సంస్థ డబ్బుతో జంప్ జిలానీ

**హుజూరాబాద్, జూన్ 18:** ఓ ప్రబుద్ధుడు ఏకంగా గోల్డ్ లోన్ సంస్థకే టోకరా పెట్టి సినీ ఫక్కీలో రూ.22 లక్షల 50 వేలతో ఉడాయించాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. సైదాపూర్ మండలానికి చెందిన కృష్ణ అనే వ్యక్తి సోమవారం హుజూరాబాద్ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల గోల్డ్‌లోన్ సంస్థ కార్యాలయానికి వెళ్లాడు.అక్కడ ఉన్న సిబ్బందితో తాను పట్టణంలోని ఓ ప్రైవేట్ బ్యాంకులో 32 తులాల బంగారం తాకట్టు పెట్టానని.. వాటిని విడిపించడానికి రూ.22 లక్షల 50వేలు అవుతాయని చెప్పాడు. దీని కోసం మీ ఫైనాన్స్ డబ్బులు సర్దితే తాకట్టుపెట్టిన బంగారాన్ని విడిపించి దానిని ఇక్కడ కుదువపెడుతానని నమ్మబలికాడు. కృష్ణ చెప్పిన మాటలు నమ్మిన సదరు గోల్డ్ లోన్ సంస్థ సిబ్బంది సరేనని



ఒప్పుకున్నారు.సంస్థ ఉద్యోగులు కృష్ణతో కలిసి డబ్బులు పట్టుకొని బంగారాన్ని విడిపించేందుకు అతడు చెప్పిన బ్యాంకుకు వెళ్లారు. అయితే గోల్డ్ లోన్ సంస్థ ఇచ్చిన డబ్బులపై కన్నేసిన కృష్ణ మార్గమధ్యలో తనకు మూత్రం వస్తుందని చెప్పి వారిని నమ్మించాడు. కృష్ణ మూత్రశాలవైపు వెళ్లినట్లుగా నటించి ఉద్యోగుల కళ్లుకప్పి మొత్తం డబ్బులతో ఉడాయించాడు.మూత్రశాలవైపు నుంచి కృష్ణ ఇంకా తిరిగిరావడం లేదని గమనించిన సిబ్బంది ఎంతకు రాకపోయేసరికి కృష్ణకు ఫోను చేశారు. ఇంకేముంది అతడి ఫోన్ స్విచ్చాఫ్ వచ్చింది. దీంతో మోసపోయామని గ్రహించిన సదరు గోల్డ్ లోన్ సంస్థ ఉద్యోగులు మంగళవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సినీ ఫక్కీలో జరిగిన ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# రాజా హత్యకేసులో వెలుగుచూసిన మరో కొత్తపేరు

**న్యూఢిల్లీ:** మేఘాలయాలో హనీమూన్ కోసం వెళ్లి దారుణ హత్యకు గురైన ఇండోర్ వ్యాపారి రాజా రఘువంశి కేసు మలుపులు తిరుగుతోంది. పోలీసుల దర్యాప్తులో మరో కొత్త పేరు వెలుగుచూసింది. అతన్ని సంజయ్ వర్మ అనే వ్యక్తిగా గుర్తించారు. రాజా-సోనమ్ పెళ్లికి ముందు, పెళ్లి తర్వాత కూడా సంజయ్ వర్మ, సోనమ్ అనేక మార్లు టెలిఫోన్‌లో మాట్లాడుకున్నట్టు గుర్తించారు. పోలీసుల కాల్ డాటా ప్రకారం మార్చి 1వ తేదీ నుంచి మార్చి 25 వరకూ సోనమ్, సంజయ్‌లు 119 సార్లు మాట్లాడుకున్నట్టు గుర్తించారు. ప్రస్తుతం సంజయ్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉంది.మేఘాలయలోని తూర్పు ఖాసి హిల్స్ జిల్లాలో రాజాపై దాడి చేసి హత్య చేశారు. వీ సావ్‌డాంగ్ జలపాతం సమీపంలో అతని మృతదేహాన్ని విసిరేశారు. పది రోజుల తర్వాత అతని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం, రాజా హత్య కోసం కిరాయికి మాట్లాడుకున్న వ్యక్తుల్లో ఒకరైన విశాల్ సింగ్ చౌహాన్ ఒక కొడవలి వంటి పదునైన ఆయుధంతో రాజాపై దాడి చేశాడు. మే 11: రాజా, సోనమ్‌ల పెళ్లి ఇండోర్‌లో జరిగింది.మే 21: షిల్లాంగ్‌కు జంటగా వచ్చారు.మే 22: షిల్లాంగ్‌లోని కీటింగ్ రోడ్డులో స్కూటీ అద్దెకు తీసుకుని సోహ్రా వెళ్లారు.మే 23: నాన్‌గ్రియట్ గ్రామం సమీపంలో ఇద్దరూ ట్రెక్కింగ్ చేశారు. చివరిసారిగా రాజా కనిపించిన సందర్భం ఇదే.మే 24: సోహ్రారిమ్‌లో స్కూటర్ వదిలేసినట్టు కనుగొన్నారు.జూన్ 2: వీ సావ్‌డాంగ్ జలపాతం సమీపంలోని ఒక లోయలో కుళ్లిపోయిన





దశలో ఉన్న రాజా మృతదేహాన్ని కనుగొన్నారు.జూన్ 7-8: నిందితులను అరెస్టు చేయగా, ఆ తర్వాత ఉత్తరప్రదేశ్‌లోని ఘాజిపూర్‌లో సోనమ్ లొంగిపోయింది.ఆ సమయంలో అక్కడే ఉన్న సోనమ్ తన భర్త రక్తస్రావంతో అరుస్తుండటంతో అక్కడి రాజాను హత్య చేసిన తర్వాత ఆమె తిరిగి అక్కడికి వచ్చింది. ఈ హత్యకు సోనమ్ కుట్ర పన్నడమే కాకుండా దాడికి సంకేతాలు ఇవ్వడంతో పాటు మృతదేహాన్ని డిస్పోజ్ చేసేందుకు కూడా సహకరించింది.వీ సావ్‌డాంగ్ జలపాత ప్రాంతం రిమోట్ ఏరియా కావడంతో ఆ ప్రాంతాన్ని హత్యకు ఎంచుకున్నట్టు పోలీసులు చెబుతున్నారు. నిందితుల్లో ఏ ఒక్కరూ గతంలో ఆ ప్రాంతానికి వెళ్లలేదు. రాజా మృతదేహం కనిపించిన చేటే హత్యకు ఉపయోగించిన రెండో ఆయుధాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు. హత్య సమయంలో ఆకాష్ రాజ్‌పుట్ ధరించినట్టు అనుమానిస్తున్న ఒక తెలుపు చొక్కా కూడా అక్కడే దొరికింది.

## బేగంపేట ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపులు



హైదరాబాద్ : బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు బాంబు బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. అప్రమత్తమైన ఎయిర్‌పోర్టు సిబ్బంది, బేగంపేట పోలీసులు.. విమానాశ్రయాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఎయిర్‌పోర్ట్‌లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. బాంబ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేస్తున్నారు. ఓ గుర్తు తెలియని దుండగుడి ఫోన్‌కాల్‌తో బేగంపేట పోలీసులు అప్రమత్తమయ్యారు.

## ఘోరం.. బాలికపై సామూహిక
### అత్యాచారం చేసి.. ఆపై చెట్టుకు ఉరేసి..!



ఒడిశా బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడి, ఆపై ఆమెను చెట్టుకు ఉరేసి చంపిన ఘటన ఒడిశా రాష్ట్రం కియోంఝర్ జిల్లాలోని గోపాల్‌పూంఏరియాలో ఆదివారం చోటుచేసుకుంది. ఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.గోపాల్‌పూర్ ఏరియాలోపి టెంట్‌లపాషీ గ్రామానికి చెందిన 17 ఏళ్ల బాలిక ఇంటర్మీడియట్ చదువుతోంది. ఆదివారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగిరాలేదు. దాంతో అంతా వెతికిన కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదుచేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులకువిచారిస్తున్నారు గోపాల్‌పూర్ ఏరియాలోపి గ్రామ శివార్లలోని పొలాల్లో చెట్టుకు వేలాడుతూ బాలిక మృతదేహం కనిపించింది.ఘటనా ప్రాంతాల్లో లభించిన మొబైల్ ఫోన్, దుస్తుల ఆధారంగా ముగ్గురు అనుమానితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ముగ్గురు నిందితులు బాలికకు తెలిసినవారేనని పోలీసుల దర్యాప్తులో తేలింది. బాలిక పోస్టుమార్టం నివేదిక వస్తే కేసు దర్యాప్తు సులువయ్యే అవకాశం ఉందని అన్నారు.

## వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి : సింగరేణి
### ఆర్జీ 2 ఏరియా జనరల్ మేనేజర్ బి వెంకటయ్య



కరీంనగర్ సింగరేణి సంస్థ ఆర్జీ 2 ఏరియాలోని నర్గుండ్కర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ %-% 2 వ బ్యాచ్ జూన్ 18 నుండి జూన్ 21, 2025 వరకు 4 రోజుల పాటు అధికారులకు ఇన్హౌస్ శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బి వెంకటయ్య, జనరల్ మేనేజర్ (హెచ్‌ఆర్డీ) కార్పొరేట్ వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్‌టర్నల్ ఫ్యాకల్టీ ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్, లీడర్‌షిప్, టీం వర్క్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, గోల్ అచీవ్‌మెంట్ వంటి అంశాలపై విస్తృతంగా శిక్షణ ఇవ్వబడుతుంది ."ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు మన అధికారులకు తమ వ్యక్తిత్వాన్ని మెరుగుపరచుకోవడానికి, సమర్థవంతమైన నాయకత్వ నైపుణ్యాలను అలవర్చుకోవడానికి ఒక గొప్ప వేదికగా నిలుస్తున్నాయి. ఎప్పటికప్పుడు మారుతున్న టెక్నాలజీ, కార్మిక సంబంధాల వాతావరణంలో మానవ వనరుల ప్రాభవాన్ని పెంచే కోణంలో ఈ శిక్షణ ఫలదాయకంగా నిలవాలని ఏరియా జనరల్ మేనేజర్ బి వెంకటయ్య అన్నారు."వర్క్ ప్లేస్‌లో ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, టీం వర్క్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ అనేవి ప్రతి అధికారిక పరిపక్వతకు మూలసూత్రాలు. ఈ నాలుగు రోజుల శిక్షణ ద్వారా అధికారులలో ఆత్మవిశ్వాసం పెరిగి, వారంతా తమ విధుల్లో మరింత ఉత్తమంగా రాణించాలని జనరల్ మేనేజర్ (హెచ్‌ఆర్డీ) కార్పొరేట్ వెంకటరామిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం నిమ్ ఎస్డి.జవీద్ అక్మల్ హుస్సైనీ, ఎక్స్టర్నల్ ఫ్యాకల్టీ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరులో దారుణం.. ఆస్తి కోసం
## కన్న తండ్రిని చంపిన కొడుకు



రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో దారుణం చోటు చేసుకుంది. ఆస్తి కోసం కన్న తండ్రిని కొడుకు హతమార్చాడు. ఈ విషాదకర సంఘటన కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధి పులుమామిడి గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన జంగయ్యకు కొడుకు శేఖర్ ఉన్నాడు. కాగా, తనకు ఉన్న అర ఎకరం పొలాన్ని అమ్మేస్తామని కొంతకాలంగా తండ్రి జంగయ్యతో కొడుకు శేఖర్ అడిగేవాడు.పొలాన్ని అమ్మేందుకు జగంయ్య అంగీకరించకపోవడంతో శేఖర్ తండ్రిపై కక్ష పెంచుకుని అర్ధరాత్రి తలపై రాయితో కొట్టి హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శేఖర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సెటిల్‌మెంట్లకు అడ్డాగా పోలీసు స్టేషన్‌లు
# కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్



రాజన్న సిరిసిల్ల : కాంగ్రెస్ హయాంలో సెటిల్‌మెంట్‌లకు అడ్డాగా పోలీస్ స్టేషన్లు మారాయని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తన భూమిని కాంగ్రెస్ నేత కబ్జా చేశాడని ఫిర్యాదు చేస్తే ఉల్టా తమ పార్టీ నేత కర్కబోయిన కుంటయ్యపైనే కేసు బనాయించి వేధించడంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. సివిల్ మ్యాటర్‌లో పోలీసులు దూరి సెటిల్‌మెంట్లు, అరాచకాలు చేయడం సమాజానికి ఎంతమాత్రం మంచిది కాదన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్‌కు చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీటీసీ కర్కబోయిన కుంటయ్య భౌతికకాయానికి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు.ఆ తరువాత మీడియాతో మాట్లాడిన కేటీఆర్, కాంగ్రెస్ నాయకులు ఏం చేస్తే అది చేయడాన్నే డ్యూటీగా భావించి పోలీసులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కుంటయ్య చావుకు కారణమైన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఎవరిని వదిలిపెట్టమన్నారు. తాము అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బిఆర్‌ఎస్ నేతలు ఎవరూ కూడా ఇంత చిల్లర, లేకి పనులు చేయలేదన్నారు.మొన్న ఏసీబీ విచారణ జరుగుతున్నప్పుడు తన కోసం హైదరాబాద్ దాకా వచ్చి ధైర్యం చెప్పిన కుంటయ్య అదే రోజు రాత్రి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసి మనసు కకావికలమైందన్నారు కేటీఆర్. రాజకీయ నాయకులు అంటే అందరూ ఏదేదో ఊహించుకుంటారన్న కేటీఆర్, బయటికి గంభీరంగా కనపడ్డా లోపల దుఃఖాన్ని దాచుకొని ఓ వైపు ప్రజల కోసం పనిచేస్తూ మరోవైపు కుటుంబాన్ని కాపాడుకునే క్రమంలో తీవ్ర ఒత్తిడికి గురవుతారన్నారు. తన భూమిని కాంగ్రెస్ నేత కబ్జా చేయడం, పోలీసులు కూడా ఆయనకే వత్తాసు పలకడంతో కుంటయ్య ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే పార్టీ నేతలను పంపి ఆయనను కాపాడుకునేందుకు శాయశక్తులా ప్రయత్నించినా సాధ్యం కాలేదన్నారు. పార్టీలో నిబద్ధత కల నాయకుడు, నిఖార్సైన గులాబీ సైనికుడు కుంటయ్య ఇద్దరు పిల్లల చదువులు, వారి పెళ్లిళ్లు , ఇతర సమస్యలు అన్నింటికీ తనదే బాధ్యత అన్నారు కేటీఆర్. కుంటయ్య కుటుంబానికి పార్టీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని హామి ఇచ్చారు.ఈరోజు కుంటయ్యకి జరిగింది రేపు మరొకరికి జరగొచ్చన్న కేటీఆర్, ఈ అరాచకాలను ప్రభుత్వం అదుపు చేయాలన్నారు. ఈ ఆపద సమయంలో కుంటయ్య కుటుంబానికి మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు. పెద్దకర్మ జరిగేదాకా పార్టీ జిల్లా నాయకత్వమే అన్ని పనులు దగ్గరుండి చూసుకుంటుందన్నారు. కుంటయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతున్ని కేటీఆర్ ప్రార్థించారు.అసలేం జరిగిందంటే..? 'కాంగ్రెస్ నాయకుడు రూ.10 లక్షల విలువైన నా భూమి కబ్జా చేసిండు.. సీఐ, ఎస్సైకి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఉల్టా నా మీద నే కేసు పెట్టిన్రు. ఇప్పుడు నాకు ప్లాటు లేదు.. నా బిడ్డ పెండ్లికి ఏమీ మిగల్లేదు. నా చావుకు కాంగ్రెస్ నాయకులే కారణం. నా కుటుంబాన్ని ఆదుకో కేటీఆర్ అన్నా' అంటూ లేఖ రాసి మాజీ ఎంపీటీసీ కర్కబోయిన కుంటయ్య సోమవారం గడ్డిమందు తాగగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. కుంటయ్యకు భార్య విజయ, కూతుళ్లు భార్గవి (22), దీక్షిత(11) ఉన్నారు. 2019లో ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరైన సందర్భంగా మద్దతుగా స్థానిక నేతలతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లారు. సోమవారం రాత్రి వరకు కుంటయ్య ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులు కుంటయ్య సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా లోకేషన్ గుర్తించారు. మంగళవారం తెల్లవారుజామున గ్రామశివారులోని పొలం వద్ద అపస్మారకస్థితిలో పడి ఉన్న కుంటయ్యను కుటుంబసభ్యులు సిరిసిల్లలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సమాచారం అందుకున్న బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాయకులు గజభీంకార్ రాజన్న, అక్కరాజు శ్రీనివాస్, అడ్డగట్ల భాస్కర్ తదితరులు దవాఖానకు చేరుకుని కుంటయ్యను పరామర్శించారు. కేటీఆర్ సూచనతో మెరుగైన వైద్యం కోసం ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేటు దవాఖానలో చేర్పించగా, చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతిచెందాడు. తన కూతురు పెండ్లికోసం కొనుగోలు చేసిన భూమిని కబ్జాచేసి తంగళ్లపల్లికి చెందిన గంగ కృష్ణారెడ్డి, మల్యాల నాగరాజు అనే వ్యక్తులు తనను చాలా ఇబ్బందులకు గురి చేసినట్టు కుంటయ్య లేఖలో ప్రస్తావించారు.ఆ తరువాత మీడియాతో మాట్లాడిన కేటీఆర్, కాంగ్రెస్ నాయకులు ఏం చేస్తే అది చేయడాన్నే డ్యూటీగా భావించి పోలీసులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కుంటయ్య చావుకు కారణమైన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఎవరిని వదిలిపెట్టమన్నారు. తాము అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బిఆర్‌ఎస్ నేతలు ఎవరూ కూడా ఇంత చిల్లర, లేకి పనులు చేయలేదన్నారు.అసలేం జరిగిందంటే..?'కాంగ్రెస్ నాయకుడు రూ.10 లక్షల విలువైన నా భూమి కబ్జా చేసిందు.. సీఐ, ఎస్సైకి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఉల్టా నా మీద నే కేసు పెట్టిన్రు. ఇప్పుడు నాకు ప్లాటు లేదు.. నా బిడ్డ పెండ్లికి ఏమీ మిగల్లేదు. నా చావుకు కాంగ్రెస్ నాయకులే కారణం. నా కుటుంబాన్ని ఆదుకో కేటీఆర్ అన్నా' అంటూ లేఖ రాసి మాజీ ఎంపీటీసీ కర్కబోయిన కుంటయ్య సోమవారం గడ్డిమందు తాగగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. కుంటయ్యకు భార్య విజయ, కూతుళ్లు భార్గవి (22), దీక్షిత(11) ఉన్నారు. 2019లో ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరైన సందర్భంగా మద్దతుగా స్థానిక నేతలతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లారు. సోమవారం రాత్రి వరకు కుంటయ్య ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులు కుంటయ్య సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా లోకేషన్ గుర్తించారు. మంగళవారం తెల్లవారుజామున గ్రామశివారులోని పొలం వద్ద అపస్మారకస్థితిలో పడి ఉన్న కుంటయ్యను కుటుంబసభ్యులు సిరిసిల్లలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సమాచారం అందుకున్న బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాయకులు గజభీంకార్ రాజన్న, అక్కరాజు శ్రీనివాస్, అడ్డగట్ల భాస్కర్ తదితరులు దవాఖానకు చేరుకుని కుంటయ్యను పరామర్శించారు. కేటీఆర్ సూచనతో మెరుగైన వైద్యం కోసం ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేటు దవాఖానలో చేర్పించగా, చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతిచెందాడు. తన కూతురు పెండ్లికోసం కొనుగోలు చేసిన భూమిని కబ్జాచేసి తంగళ్లపల్లికి చెందిన గంగ కృష్ణారెడ్డి, మల్యాల నాగరాజు అనే వ్యక్తులు తనను చాలా ఇబ్బందులకు గురి చేసినట్టు కుంటయ్య లేఖలో ప్రస్తావించారు.

## ఇరాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు.. 585 మంది మృతి



ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం రోజురోజుకూ ముదురుతున్నది. గతవారం ఇరాన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరిట దాడులు ప్రారంభించినప్పటి నుంచి ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. వరుసగా ఆరో రోజు కూడా ప్రతిదాడులతో ఇరు దేశాలూ విరుచుకుపడుతున్నాయి. ఇక ఇరాన్ సైనిక స్థావరాలు, చమురు క్షేత్రాలు, అణువుద్ధి కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ దళాలు భీకర దాడులు కొనసాగిస్తున్నాయి. రాజధాని టెహ్రాన్ ) సహా పలు కీలక ప్రాంతాలు, నగరాలపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ భారీ నష్టాన్ని చవిచూస్తోంది. ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్‌లో ఇప్పటి వరకూ 585 మంది ప్రాణాలు కోల్పోయినట్లు మానవ హక్కుల సంఘాలు తాజాగా తెలిపాయి. దాదాపు 1326 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. మృతుల్లో 239 మంది టెహ్రాన్ వాసులు కాగా, 126 మంది భద్రతా సిబ్బంది, ఉన్నత అధికారులు ఉన్నట్లు సమాచారంటెహ్రాన్ ఖాళీ చేయండి: ఇజ్రాయెల్ఇరాన్ రాజధాని టెహ్రాన్ నగర నడిబొడ్డున నివసిస్తున్న దాదాపు 3.30 లక్షల మందిని ఖాళీ చేయాలని ఇజ్రాయెలీ సైన్యం అంతకుముందు పిలుపునిచ్చింది. పశ్చిమాసియాలో అతి పెద్ద నగరాలలో ఒకటైన టెహ్రాన్‌లో దాదాపు కోటి మంది నివసిస్తున్నారు. ఇజ్రాయెల్ జనాభాకు ఇది దాదాపు సరిసమానం.బంకర్ బస్టర్ ఇవ్వండి..ఇరాన్ అణు కేంద్రాలపై దాడులు చేసేందుకు తమకు '14వేల కిలోల బంకర్ బస్టర్' బాంబులను ఇవ్వాలని అమెరికాను ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కోరినట్టు సమాచారం. ఇరాన్ అణు కేంద్రాలను ఇజ్రాయెల్ టార్గెట్ చేయగా, ఫోర్డో అణు శుద్ధి కర్మాగారాన్ని మాత్ర ధ్వంసం చేయలేకపోయింది. పర్వతప్రాంతాల్లో భూగర్భంలో నిర్మించిన ఈ అణు కేంద్రాన్ని ధ్వంసం చేసేందుకు బంకర్ బస్టర్‌ను వాడాలని ఇజ్రాయెల్ భావిస్తున్నది. అమెరికా వద్ద ఉన్న ఈ బాంబ్‌ను 'ఎంవోపీ'గా పిలుస్తారు. ఇది 200 అడుగుల బలమైన శిలను తుత్తునియలు చేయగలదు.నటాంజ్‌పై దాడి నిజమే: ఐఏఈఏఇరాన్‌లో అత్యంత రహస్యంగా, సురక్షితంగా నిర్వహిస్తున్న అణు స్థావరం నటాంజ్ న్యూక్లియర్ కాంప్లెక్స్‌పై ఇజ్రాయెల్ అత్యంత కచ్చితత్వంతో దాడులు నిర్వహించింది. భూగర్భంలో అత్యంత లోతులో ఉన్న నటాంజ్ న్యూక్లియర్ కాంప్లెక్స్‌పై ఇజ్రాయెల్ క్షిపణులు దాడి చేసినట్లు ఐక్య రాజ్య సమితికి చెందిన అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ(ఐఏఈఏ) మంగళవారం వెల్లడించింది. భూమి లోపల ఎంతో లోతులో నిర్మించిన ఈ స్థావరాన్ని ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకోవడం ఇజ్రాయెల్‌కు సాధ్యం కాదని గతంలో అనేక దేశాలు భావించాయి. నటాంజ్ యురేనియం శుద్ధి కర్మాగారంలోని భూగర్భ విభాగాన్ని ఇజ్రాయెల్ నేరుగా కొట్టినట్లు తమ వద్ద సమాచారం ఉందని ఐఏఈఏ తెలిపింది.

## 'డబ్బులిచ్చి ఆమెతో ఎవరైనా శృంగారం చేయొచ్చు'
## శాడిస్ట్ భర్తకు ఢిల్లీ హైకోర్టు బెయిల్ నిరాకరణ




న్యూ ఢిల్లీ, భార్యను సరిగా చూసుకోకపోవడమేగాక పలు విధాలుగా చిత్రహింసలు పెట్టి, ఇతరులతో శృంగారానికి బలవంతం చేసిన భర్తకు బెయిలు ఇచ్చేందుకు ఢిల్లీ హైకోర్టు (%ణవశ్రీష్ట్రఱ నఱస్త్రష్ట్రఛీశీబతీ%) నిరాకరించింది. నిందితుడిపై అత్యాచారం, సామూహిక అత్యాచార యత్నం, లైంగిక వేధింపులు, క్రూరమైన ప్రవర్తన, విశ్వాసాన్ని భంగపరచడం లాంటి అభియోగాలు నమోదై ఉన్నందున అతడికి బెయిల్ ఇచ్చేందుకు కోర్టు ససేమిరా అంది.ఇది సాధారణ వైవాహిక వేధింపుల కేసు కాదని నిందితుడి బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ గిరీశ్ కథపాలియా వ్యాఖ్యానించారు. కేసు వివరాల ప్రకారం.. మరిది లైంగికంగా వేధిస్తున్నాడని చెప్పినా భర్త నిర్లక్ష్యం చేసేవాడని, మాట వినకపోతే బ్లేడుతో నా చేతులను గాయపర్చి అలాగే వంట చేయించేవాడని, హోటల్‌కు తీసుకువెళ్లి స్నేహితులతో శృంగారంలో పాల్గొనమని బలవంతం చేస్తే తప్పించుకొని వచ్చానని బాధితురాలు ఫిర్యాదు చేసింది.నిందితుడు తన భార్య ఫొటోలతో నకిలీ ఇన్‌స్టా ఐడీ సృష్టించి.. 'డబ్బులిచ్చి ఎవరైనా శృంగారంలపాల్గొనవచ్చు' అంటూ ఆన్‌లైన్ ఆఫర్ ప్రకటించినట్లు బాధితురాలు కోర్టుకు ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొంది. ఈ వాంగ్మూలాన్ని పరిగణనలోకి తీసుకొన్న హైకోర్టు నిందితుడికి బెయిలు మంజూరుకు నిరాకరించింది. అతడి బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది.

## కుషాయిగూడ సమగ్రాభివృద్ధికి సంక్షేమ సంఘం కృషి : సింగిరెడ్డి మశేఖర్‌రెడ్డి



సంక్షేమ సంఘం కృషి చేస్తుందని సంఘం అధ్యక్షుడు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని కుషాయిగూడలోని పలు కాలనీలలో ఏర్పాటు చేసిన సూచిక బోర్డులను సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చక్రపాణిగౌడ్, కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుషాయిగూడను పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని, అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని సూచించా ఈ కార్యక్రమంలో అసోసియెషన్ ప్రతినిధులు చల్లా వీరేశం, చిత్తుల కిషోర్‌గౌడ్, కొడకండ్ల యాదయ్య, వాసుదేవ్ ముదిరాజ్, చల్లా ప్రభాకర్, చల్లా వెంకటేశ్, అనిల్‌బాబు, యవపురం రవి, లక్ష్మణ్‌గౌడ్, బాల్‌నర్సింహ్మా, బ్రహ్మాచారి, గోపాల్, చంద్రశేఖర్, శ్రీధర్, వెంకటేశ్‌గౌడ్, దినేష్, క్రాంతి, శంకర్‌గౌడ్, లావణం శ్రీనివాస్, శ్రీకాంత్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, సుదర్శన్, బాలకృష్ణ, సాకేత్‌గౌడ్, రమేశ్ చౌదరి, లక్ష్మణ్, రాజేశ్, బాలరాం చౌదరి, సోనుచౌదరి, రాజుశర్మ, నర్సింహ్మా, శ్రీను, సత్యనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌దే పైచేయి !

ఆపరేషన్ కగార్‌కు నిరసనగా ఇందిరాపార్కు వద్ద అఖిల పక్షాలు మహాధర్నా చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలని పలువురు ఈ మహాధర్నాలో డిమాండ్ చేశారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని కోరారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, తమ్మినేని వీరభద్రం, నారాయణమూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నా జరిగి 24 గంటలు కూడా గడవక ముందే మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగి అగ్రనేతలు ముగ్గురు నేలకొరిగారు. ఈ ఎన్‌కౌంటర్‌తో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉలిక్కిపడింది. నాడు విప్లవ ఉద్యమానికి ఊతమిచ్చిన వెలిశాల.. నేడు శోకసంద్రంలో మునిగింది. ఇదే గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్, ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్ వార్ ఉద్యమంలోకి వెళ్లిన గాజర్ల రవి అంచెలంచెలుగా ఎదిగారు. దళ సభ్యుడి స్థాయి నుంచి కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వంతో మావోయిస్టులు జరిపిన శాంతి చర్చల్లో ప్రతినిధిగా ఉన్నారు. గాజర్ల రవిపై 25 లక్షల రివార్డు ఉంది. మొత్తంగా అగ్రనేతలు అంతా హతమువుతన్నారు. కేంద్రం ఏదైతే కోరుకుంటందో అదే జరుగుతోంది. నిజానికి పీపుల్స్ వార్ రాకతోనే గ్రామాల్లో పెత్తందారీ వ్యవస్థ అంతరించింది. దొరల సామ్రాజ్యానికి చెక్ పడింది. గడీల పాలన అంతమొందింది. ఊర్లో భూస్వాముల అఘాయిత్యాలు ఆగాయి. రాజకీయ నేతల దూకుడు తగ్గింది. ఏదైనా పనిచేయాలంటే రాజకీయ నాయకులు భయపడేవారు. కానీ ఇప్పుడు రాజకీయ నాయకుల పెత్తనం పెరిగింది. భయమన్నది లేకుండా పోయింది. అఇకారంలోకి వచ్చి భూములను కబ్జా చేస్తున్నారు. అప్పనంగా అమ్ముకుంటున్నారు. తప్పుడు పనులు చేసే రాజకీయ నాయకులకు, బూకబ్జాదారులకు పీపుల్స్ వార్ హయాలో భయం ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేకుండా పోయింది. ఎందుకంటే దళాలను చుట్టుముట్టి మట్టుబెడుతున్న కారణంగా మావోలు అంతరించి పోతున్నారు. ముఖ్యంగా మావోలను అంతమొందించాలని కేంద్రం కంకణం కట్టుకుంది. ఈ సమయంలో ఇక చర్చలకు తావు లేదన్న విధంగా కేంద్రం మొండిగా ఉంది. మావోలపైనే ఎందుకనో దూకుడుగా వ్యవహరిస్తోంది. కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత కానీ, మణిపూర్‌లో అల్లర్లు అణచివేయడంలో కానీ ఇంత దూకుడు కనిపించడం లేదు. అందుకే ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరి స్తోందని మహాధర్నాలు పలువురు నేతలు విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో ఎక్కువ మంది ఆదివాసీలే చనిపోతున్నారని కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతియుత చర్చలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ తమ పార్టీ దృష్టిలో ఆపరేషన్ కార్పొరేట్ కబ్జా అని.. మానవత్వానికి ఇది ఒక మచ్చ అని పలువురు విమర్శించారు. అణచివేయాల్సింది మావోయిస్టులను కాదు.. దోపిడీనని ఈ ధర్నాలో పాల్గొన్న వారు గళమెత్తారు. మావోయిస్టులను చంపడం కాదు.. జల్, జంగిల్, జమీన్ నినాదానికి పరిష్కారం చూపించాలని కోరారు. ఆదివాసీ, పౌర సంఘాలతో భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపాలన్నారు. శాంతి చర్చలు జరపకపోవడం వల్లే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం నెలకొందని చెప్పారు. 'మావోయిస్టులతో చర్చలు జరపాలని మేం అంటే.. మమ్మల్ని మావోయిస్టులు అంటున్నారు. మేం మావోయిస్టులు అయితే మైకులు ఎందుకు పట్టుకుంటాం.. తుపాకులు పట్టుకునే వాళ్లం'అని కూడా అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ సమస్య నైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోందని ,నక్సలైట్లు చర్చలకు సిద్ధంగా ఉంటే..ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో మావోయిస్టులతో చర్చలు జరిపారని, మోదీ ప్రభుత్వం మాత్రం మావోలతో చర్చలకు సిద్ధంగా ఉన్నా చంపేస్తోందని విమర్శించారు. మావోయిస్టులను చంపడం తాత్కాలిక ఉపశమన మేనని శాశ్వత పరిష్కారం కాదని గుర్తు చేశారు. శాంతిచర్చలు జరిపితే పరిష్కారం దొరుకుతుందని మోదీ, అమిత్‌షా గ్రహించాలని చెప్పారు. అడవుల్లోని ఖనిజ సంపదను అంబానీ,అదానీలకు దోచిపెట్టేందుకే అమిత్ షా ..నక్సలైట్ రహిత దేశంగా చేస్తామంటున్నారని కూడా విమర్శలు గుప్పించారు. పాకిస్తాన్ తో చర్చలు జరిపిన కేంద్రం.. భరత మాత ముద్దు బిడ్డలైన మావోయిస్టులతో ఎందుకు చర్చలు




జరపడం లేదని ప్రశ్నించారు. అన్యాయాన్ని అడిగిన వాడు నక్సలైట్.. అడగని వాడు ఆల్ రైట్ అనే ఉద్దేశంతో కేంద్రం వ్యవహరిస్తుందని విమర్శించారు. అణిచివేయాల్సింది మావోయిస్టులను కాదు దోపిడీని అని అన్నారు. మావోలతో చర్చలు జరపకున్నా సరే... ఆదివాసీ సంఘాలతో చర్చలు జరపాలని సూచించారు. భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపండి. దేశంలోని సహజ వనరులను ప్రజల అభివృద్ధి కోసమే వాడాలని రాజ్యాంగంలో తెలిపిందన్నారు. చర్చలు జరిపితే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం ఆగుతుందన్నారు. చర్చలు జరగకుంటే మావోయిస్టులకు ఇబ్బంది లేదు... ప్రభుత్వానికి ఇబ్బంది లేదు. కానీ ఆదివాసీ బిడ్డలకు కష్టం వస్తుంది.. వారి హక్కుల భంగం కలుగుతుందని హెచ్చరించారు. కార్పొరేట్ సంస్థలకు అటవీ సంపదను కట్టబెట్టే కుట్రలో భాగంగానే ఆదివాసీలపై కేంద్రం యుద్ధం చేస్తుందన్నారు. అడవిలోకి కేంద్రం ఎందుకు వెళ్తోంది. ఆపరేషన్ కగార్ ప్రైవేట్ సంస్థల కోసమే అని విమర్శించారు. మొత్తంగా ఇప్పుడు కేంద్రం అనుకున్న విధంగా మావోలు అంతమొందించే ప్రక్రియ తుదిదశకు చేరుకుంది. అయితే దోపిడీ ఉన్నంతకాలం పోరాటం ఉంటుంది. రాజకీయ దోపిడీ ఉంటే తిరుగుబాటు తప్పదని చరిత్ర రుజువు చేసింది. రాజకీయ దోపిడీని అరికట్టాలి. జబ్బుకు చికిత్స చేయడం కన్నా అసలు జబ్బులే రాకుండా నిరోధించ గలగడం ముఖ్యమని వైద్యశాస్త్రంలో చెబుతారు. అందుకోసం కృషి చేయడం మంచిది. సమాజంలో ఉత్పన్నమయ్యే అశాంతికి, ఇతర సమస్యలకు పరిష్కారం చూపకుండా కేవలం మావోలను అణచివేస్తే సమస్య సమిసి పోదని గుర్తించాలి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకో కుండా, ప్రజలు అసంతృప్తితో చేసే ఆందోళనలపై ప్రభుత్వం తమ బలాన్ని, బలగాలను ప్రయోగించడం వల్ల లాభం లేదు. ఉద్యమాలను, ఆందోళనలను ప్రతిష్ఠగా తీసుకొని ఎంత గొప్పగా వాటిని అణచివేశామో చెప్పుకోవడం సరికాదు. మార్చి 31 వరకు సంపూర్ణంగా నక్సలిజాన్ని నిర్మూలిస్తామని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ ప్రస్తుతం ఎక్కడైతే కేంద్రీకరించి పని చేస్తుందో ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి వారిని మట్టుపెడుతున్న తీరుతో వారు అంతమొందడం ఖాయం కానీ...ప్రజల్లో గూడుకట్టుకున్న ఆందోళ నలను మాత్రం అణచివేయడం సాధ్యం కాదని గుర్తించాలి.

# హిందీ బోధన తప్పనిసరి కాదు

**• మరో భాషను ఎంచుకునే అవకాశం ఉంది • హిందీపై వెనక్కి తగ్గిన మహారాష్ట్ర ప్రభుత్వం**

**ముంబై,జూన్ 18:** ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి చదివే పిల్లలందరికీ హిందీ విధిగా బోధించాలని ఇటీవల మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై తాజాగా రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. వ్యతిరేకత రావడంతోనే వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. అయితే తప్పనిసరి అనే పదాన్ని నోటిఫికేషన్ నుంచి తొలగించింది. ప్రభుత్వ నిర్ణయంపై వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బుధవారం మహారాష్ట్ర పాఠశాలల విద్యాశాఖ ఓ ప్రకటనను విడుదల చేసింది. అందులో 'తప్పనిసరి' అనే పదాన్ని తొలగించింది. హిందీకి బదులు మరో భాషను ఎంచుకునే అవకాశం విద్యార్థులకు కల్పించింది. అయితే, ఆ భాష నేర్చుకోవాల నుకునే తరగతిలో కనీసం 20 మంది విద్యార్థులు తప్పనిసరిగా ఉండాలని పేర్కొంది. అప్పుడే ఆ సబ్జెక్టు పాఠశాలలో అందుబాటులో ఉంటుందని స్పష్టం చేసింది. ఆ భాషకు సంబంధించిన ఉపాధ్యాయుడి నియామకం కుదరకపోతే ఆన్‌లైన్ ద్వారా తరగతులు జరుగుతాయని వెల్లడించింది. జాతీయ విద్యా విధానంలో భాగమైన త్రిభాషా సూత్రంలో భాగంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు హిందీ, ఇంగ్లీషు, ఒక స్థానిక భాషను నేర్చుకోవాలని కేంద్రం పేర్కొంది. ఈ విధానాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ద్విభాషా సూత్రానికే కట్టుబడి ఉంటామని, హిందీని బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని డీఎంకే స్పష్టం చేస్తోంది. ఈ క్రమంలోనే హిందీని తప్పనిసరి చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. దీనిపై 'మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన' అధ్యక్షుడు రాజ్ ఠాక్రేతో పాటు ఉద్ధవ్ ఠాక్రే నుంచి కూడా తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ క్రమంలో దీనిపై పోరాడేందుకు ఠాక్రేలు ఏకం కానున్నారనే చర్చ మొదలైంది. రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది.






# భారత్‌కు పశ్చిమాసియా సెగ

ఉరుము ఉరిమి మంగలంమీద పడిన చందంగా ఇరాన్ –ఇజ్రాయెల్ మధ్య రగిలిన యుద్ధజ్వాలల ప్రభావం పరోక్షంగా భారత్‌పై పడే సూచనలు అధికంగా కనిపిస్తున్నాయి. ఇరాన్– ఒమన్ దేశాలను విభజిస్తూ, పర్షియన్ గల్ఫ్‌కు దారితీసే కీలకమైన హర్మూజ్ జలసంధికి యుద్ధం విస్తరించినట్లు తాజాగా ఆ ప్రాంతంలో మూడు నౌకలు దగ్ధమవడాన్ని బట్టి తెలుస్తోంది. అదే నిజమైతే, భారత్ సహా అనేక దేశాలు చమురు సంక్షోభంలో చిక్కుకుని విలవిల్లాడే పరిస్థితి ఎంతో దూరంలో లేదు. అత్యంత ఇరుకైన హర్మూజ్ జలసంధి ద్వారానే పశ్చిమాసియా దేశాలనుంచి ప్రపంచానికి రోజూ కోట్లాది పీపాల చమురు రవాణా అవుతూ ఉంటుంది.పశ్చిమాసియా దేశాలనుంచి భారత్ దిగుమతి చేసుకునే చమురులో 40 శాతం ఈ మార్గం ద్వారానే వస్తుంది. యుద్ధ సమయంలో ఈ మార్గం గుండా వెళ్తున్న చమురు ఓడలపై దాడులు చేసి, వైరిపక్షాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నించడం కద్దు. నాలుగు దశాబ్దాల కిందట ఇరాన్ ఇరాక్ మధ్య యుద్ధం మొదలైనప్పుడు హర్మూజ్ జలసంధి గుండా వెళ్లే చమురు ఓడలపై పరసర్పం దాడులు జరుపుకోవడంతో ప్రపంచ దేశాలు చమురు సంక్షోభంలో చిక్కుకున్న విషయం విస్మరించరాని అంశం. ఇరాన్ ఒమన్ దేశాలను విడదీసే హర్మూజ్ జలసంధిపై ఇరాన్‌దే ఆధిపత్యం. యుద్ధం ముదిరితే ఈ జలసంధిని ఇరాన్ మూసివేసే ప్రమాదం ఉంది. అలాగే ఇరాన్ నుంచి చమురును రవాణా చేసే ఓడలపై ఇజ్రాయెల్ దాడులు చేయనూవచ్చు. దీంతో చమురు అందక అనేక దేశాలు అల్లాడిపోవడం తథ్యం.భారత్‌కు సైతం ఒకప్పుడు ఇరానే అతి పెద్ద చమురు ఎగుమతిదారు. 2019లో అమెరికా ఆంక్షలు విధించడంతో ఇరాన్ నుంచి చమురు దిగుమతులు తగ్గించుకుని, రష్యా, ఇరాక్, సౌదీ అరేబియాలపై ఎక్కువగా ఆధారపడుతోంది. హర్మూజ్ జలసంధిలో దాడులు పెరిగితే చమురు రవాణా స్తంభించిపోయి, ధరలు ఆకాశాన్నంటితే ఆ పరిణామం భారత్‌కూ ప్రమాద హేతువే. మరోవైపు దౌత్యపరంగానూ భారత్ చిక్కుల్లో పడే సూచనలు కనిపిస్తున్నాయి. ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలతో భారత్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. రెండింటిలో ఏదో ఒక దేశాన్ని ఎంచుకోమంటే అది భారత్‌కు ఆత్మహత్యాసదృశమే అవుతుంది. అందుకే ఎప్పటిలాగే తటస్థ వైఖరిని అవలంబిస్తోంది. ఇటీవల షాంఘై సహకార సంస్థ ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని నిర్ద్వంద్వంగా ఖండించగా, భారత్ మాత్రం దౌత్యపరమైన మార్గాల ద్వారా యుద్ధానికి పరిష్కారం కనుగొనాలంటూ మధ్యేమార్గాన్ని అనుసరించింది.షాంఘై సహకార సంస్థలో ఇరాన్, భారత్ రెండూ సభ్యదేశాలే అయినప్పటికీ భారత్ గోడమీది పిల్లివాటాన్ని ప్రదర్శించడం అనేక విమర్శలకు దారితీసింది. బ్రెజిల్‌లో వచ్చే నెలలో జరగనున్న బ్రిక్స్ సదస్సు కూడా భారత్‌కు సంకటంగా మారే పరిస్థితి కనిపిస్తోంది. బ్రిక్స్ దేశాల కూటమిలో ఇరాన్‌కు కూడా సభ్యత్వం ఉండటంతో భారత్ పరిస్థితి ముందు నుయ్యి వెనక గొయ్యి చందంగా మారబోతోంది. ఇరాన్‌ను సమర్థించడం ద్వారా ఇజ్రాయెల్‌తో విభేదిస్తే అమెరికాతో కోరి కయ్యం తెచ్చుకున్నట్లే అవుతుంది. ఇక, ఇరాన్‌లో భారత్ ఇప్పటికే చేపట్టిన చాబహార్ ఓడరేవు నిర్వహణపై కూడా యుద్ధ మేఘాలు కమ్ముకున్నట్లే కనిపిస్తోంది. ఈ ఓడ రేవు కోసం భారత్ ఇప్పటికే కోట్లాది డాలర్లు ఖర్చు చేసింది. ఇజ్రాయెల్ దాడుల్లో ఓడరేవు దెబ్బతింటే, అది భారత్‌కు తీరని నష్టం కలిగిస్తుంది. మరోవైపు ఇరాన్‌లో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులను క్షేమంగా స్వదేశానికి తీసుకురావలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. యుద్ధ నేపథ్యంలో ఇరాన్ గగనతలాన్ని మూసివేయడంతో టెహ్రాన్ నుంచి భూమార్గం ద్వారానే విద్యార్థుల్ని తీసుకురావలసి ఉంటుంది. ఇరాన్– ఇజ్రాయెల్ యుద్ధానికి చరమగీతం

# డిఎన్ఏ పరీక్షలతో మృతుల గుర్తింపు



**• గుర్తించిన వారి మృతదేహాల అప్పగింత**

**అహ్మదాబాద్,జూన్ 18:** అహ్మదాబాద్‌లోప్రమాదానికి గురైన ఎయిరిండియా బోయింగ్ విమాన మృతుల గుర్తింపు ప్రక్రియ కొలిక్కి వచ్చింది. డిఎన్ఏ టెస్టుల ద్వారా గుర్తించిన వారి శరీరీ భాగాలను వారి కుటుంబాలకు అప్పగించారు. విపరీతమైన వేడిలో కాలిన శరీరాలను డెన్ఏ ద్వారా గుర్తించడం కష్టసాధ్యంగా మారినా చివరకు ప్రక్రియను ముగించారు. ప్రమాదం వాటిల్లిన ఐదు రోజుల తర్వాత 163 మృతదేహాల గుర్తింపు పక్రియ పూర్తయింది. దీనికోసం డీఎన్ఏ పరీక్షలపై ఆధారపడిన విషయం తెలిసిందే. 124 భౌతికకాయాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. విమానంలో ఉన్న 242 మందిలో ఒక్కరు మినహా అందరూ, బయట మరో 29 మంది ఈ ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఎయిరిండియా పైలట్ సుమిత్ సభర్వాల్‌కు మంగవారం ముంబయిలో అంత్యక్రియలు నిర్వహించారు. 35 ఏళ్లుగా పనిచేస్తూ ఎంతోమందిని ఆయన తీర్చిదిద్దారని సహచరులు చెమర్చిన కళ్లతో గుర్తుచేసుకున్నారు. మృతిచెందిన సిబ్బందిలో మరికొందరి అంత్యక్రియలు కూడా పూర్తయ్యాయి. ప్రమాదంపై విచారణ చేపట్టిన బృందం మూడు నెలల్లో నివేదిక సమర్పించనుందని పౌరవిమానయాన శాఖ సహాయమంత్రి మురళీధర్ మొహోల్ తెలిపారు. ఎయిరిండియా వద్దనున్న 34 బోయింగ్-787 డ్రీమ్‌లైనర్ విమానాల్లో 12 వాటికి తనిఖీలు పూర్తయ్యాయని, వాటిలో ఎలాంటి లోపాలు బయటపడలేదని పుణెలో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ నెల 12న బీజే వైద్య కళాశాల హాస్టల్ భవనంపై విమానం కుప్పకూలి, మంటలు చెలరేగడంతో.. అందులోని విద్యార్థులు భయాందోళనకు గురికావడంపై మరో వీడియోలో వెలుగులోకి వచ్చింది. ప్రాణాలు కాపాడుకునేందుకు కొందరు విద్యార్థులు రెండు, మూడు అంతస్తుల్లోని బాల్కనీల నుంచి బెడ్‌షీట్లు, తాళ్ల సాయంతో కిందికి దూకడం అందులో కనిపించింది. భవనానికి ఒకవైపు భారీగా మంటలు చెలరేగగా.. మరోవైపు నుంచి వీరు కిందికి దూకుతున్నట్లు వీడియోలో ఉంది. ప్రమాద బాధితులకు అవసరమైన న్యాయసాయం అందించడానికి గుజరాత్ రాష్ట్ర న్యాయసేవల సంస్థ ముందుకు వచ్చింది. మానసిక చికిత్స అవసరమైనా తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపింది.

# కోహ్లీ, రోహిత్ లేని లోటును గిల్ భర్తీ చేయగలడు

**• గిల్‌పై జోస్ బట్లర్ ప్రశంసల జల్లు**



టీమిండియా నయా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జోస్ బట్లర్ ప్రశంసల జల్లు కురిపించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల నైపుణ్యాలు ఒక్కటైతే శుభ్‌మన్ గిల్ అని కొనియాడాడు. కోహ్లీ, రోహిత్ లేని లోటును గిల్ భర్తీ చేయగలడని అభిప్రాయపడ్డాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు టెస్ట్‌ల సిరీస్ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. అయితే కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో శుభ్‌మన్ గిల్ సారథ్యంలో టీమిండియా ఈ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ నేపథ్యంలో మాట్లాడిన బట్లర్.. శుభ్‌మన్ గిల్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'శుభ్‌మన్ గిల్ అద్భుతమైన ఆటగాడు. మాట్లాడేటప్పుడు అతను చాలా ప్రశాంతంగా కనిపిస్తాడు. కానీ మైదానంలో దూకుడుగా ఉంటాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కలిస్తే శుభ్‌మన్ గిల్ అనేది నా అభిప్రాయం. అతను ఈ ఇద్దరి దిగ్గజాల నుంచి ఎంతో నేర్చుకున్నాడు. కానీ చాలా వరకు తన ఆటపై సొంత ముద్ర వేసుకున్నాడు.టెస్ట్ క్రికెట్‌లో సారథ్యం వహించడం అంటే దేశంలో మూడో లేదా నాలుగో వ్యక్తికి దక్కే అత్యంత ప్రభావవంతమైన హోదా లాంటిది. శుభ్‌మన్ గిల్ క్రీజులో ఉన్నప్పుడు బ్యాటర్‌గా ఉండాలని కోరుకుంటాడు. ఆ తర్వాతే అతను తన కెప్టెన్సీపై ఫోకస్ పెడుతాడు. బ్యాటింగ్ సమయంలో ఎలాంటి ఒత్తిడి తీసుకోడు. రెండు పాత్రలకు న్యాయం చేయాలని ప్రయత్నిస్తాడు.ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ చూసి అవాక్కయ్యాను. వయసులో నా కంటే అతను 20 ఏళ్లు చిన్నవాడు. కానీ అతను తన బ్యాటింగ్‌తో యావత్ క్రికెట్ ప్రపంచాన్ని సంభ్రమాశ్చర్యానికి గురి చేశాడు. 35 బంతుల్లో సెంచరీ చేశాడు.'అని ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో స్టువర్ట్ బ్రాడ్ చెప్పుకొచ్చాడు.

# వన్డేల్లో కొత్త కెప్టెన్‌ను బీసీసీఐ నియమించే అవకాశం



రోహిత్ శర్మ ఇటీవల టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించాడు. అంతకుముందు 2024 టీ20 ప్రపంచ కప్ తర్వాత రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో టీం ఇండియా ఓటమి తర్వాత రోహిత్ టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకోవడం ప్రతికూల ప్రభావం చూపనుంది. తాజాగా వన్డే క్రికెట్ నుంచి కూడా రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఒకవేళ వన్డే ఫార్మాట్లో రోహిత్ శర్మ కొనసాగినా కెప్టెన్సీ మార్పు జరిగే అవకాశం ఉందని ప్రచారం జోరందుకుంది. భారత క్రికెట్ నియంత్రణ బోర్డురోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించి, యువ ఆటగాళ్లకు బాధ్యత అప్పగించే అవకాశాలను కొట్టిపారేయలేం. ఒకవేళ రోహిత్ శర్మ ఈ 50 ఓవర్ల ఫార్మాట్ నుంచి రిటైర్ అయితే, వన్డేల్లో భారత జట్టుకు ఎవరు కెప్టెన్ అవుతారో చూడాలి. భారత వన్డే జట్టు కెప్టెన్‌గా రోహిత్ శర్మ కొనసాగుతున్నాడు. ఇటీవల టెస్టులకు వీడ్కోలు పలికాడు. ఒకవేళ వన్డేల నుంచి రోహిత్ శర్మ రిటైర్ అయితే, పరిస్థితి ఏంటని పెద్ద ప్రశ్న తలెత్తవచ్చు. ఇటీవల శుభ్‌మాన్ గిల్‌ను భారత టెస్ట్ జట్టుకు కెప్టెన్‌గా నియమించారు. గిల్ పేరుతో పాటు జస్‌ప్రీత్ బుమ్రా, రిషబ్ పంత్ పేర్లు వినిపించగా.. చివరికి హెడ్ కోచ్ గౌతం గంభీర్, సెలెక్టర్లు గిల్ వైపు మొగ్గుచూపారు. రోహిత్ శర్మ తర్వాత, వన్డేల్లో భారత జట్టు కెప్టెన్ రేసులో ఐదుగురు ఆటగాళ్ల పేర్లు పరిశీలించే అవకాశం ఉంది. వారు గిల్, హార్దిక్ పాండ్యా, శ్రేయస్ అయ్యర్, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్. అయతే రాహుల్‌కు పగ్గాలు ఇచ్చే అవకాశం తక్కువే. పాండ్యా తరచు గాయాలపాలవుతుంటాడు. గిల్, అయ్యర్, పంత్ మధ్య వన్డే కెప్టెన్సీ కోసం పోటీ ఎదురవుతుంది. టెస్టులకు ఎలాగూ కెప్టెన్ చేశారు కనుక శుభ్‌మన్ గిల్ వన్డేల్లోనూ సారథ్య బాధ్యతలు అందుకునే అవకాశాలు అధికంగా ఉన్నాయి. రిషబ్ పంత్, అయ్యర్‌ల నుంచి గిల్‌కు పోటీ ఎదురవ్వొచ్చు. ఒక్కో ఫార్మాట్ కు ఒక్కో కెప్టెన్ బదులుగా రోహిత్ ఉన్న సమయంలోనే కెప్టెన్సీ పగ్గాలు మరో ప్లేయర్‌కు దక్కడాన్ని కొట్టిపారేయలేం. వన్డేల్లో కెప్టెన్‌గా రేసులో అయ్యర్ పేరు కచ్చితంగా ఉంటుంది. ఐపీఎల్ గత 4 ఐపీఎల్ సీజన్లలో కెప్టెన్‌గా తానేంటో నిరూపించుకున్నాడు. బ్యాటర్‌గానూ సత్తా చాటుతున్నాడు. దేశవాళీలోనూ మ్యాచ్‌లాడి మరింత రాటుదేలాడు. గిల్, అయ్యర్‌లలో ఎవరికి పగ్గాలు అప్పగిస్తారో నని క్రికెట్ ప్రేమికులు అప్పుడే డిస్కషన్ మొదలుపెట్టారు. భారత జట్టుకు ప్రస్తుతం 3 ఫార్మాట్లలో ముగ్గురు వేర్వేరు కెప్టెన్లు ఉన్నారు. వన్డేల్లో రోహిత్ శర్మ, టెస్టుల్లో కొత్త కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ బాధ్యతలు చేపట్టాడు. సూర్యకుమార్ యాదవ్ టీ20ల్లో భారత జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు. రోహిత్ శర్మ వచ్చే వన్డే వరల్డ్ కప్ వరకు ఆడతాడని అతడి సన్నిహితులు చెబుతున్నారు. కానీ కెప్టెన్‌గా హిట్ మ్యాన్‌నే కొనసాగిస్తారని ఎవరూ గ్యారంటీ ఇవ్వలేరు.





# టెస్టు కెప్టెన్సీని నేనే వద్దనుకున్నా

**• స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా**

టీమ్ఇండియా స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ టెస్టులకు గుడ్ బై చెప్పడంతో జట్టుకు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రానే కెప్టెన్ అవుతాడని అందరూ భావించారు. అప్పటికే రోహిత్‌కు డిప్యూటీగా ఉన్న బుమ్రాకు సెలక్టర్లు కెప్టెన్‌గా ప్రమోషన్ ఇవ్వడం పక్కా అనుకున్నారు. కానీ, యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ వైపు మొగ్గు చూపిన సెలక్షన్ కమిటీ అతడికి జట్టు పగ్గాలు అప్పగించింది. దీంతో సీనియర్ బుమ్రాను కాకుండా గిల్‌కు నాయకత్వ బాధ్యతలు ఇవ్వడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. దీనిపై బుమ్రా తాజాగా స్పందించాడు. టెస్టు కెప్టెన్సీని తానే వద్దనుకున్నట్లు బుమ్రా తెలిపాడు. ఈ విషయాన్ని బీసీసీఐకు ఐపీఎల్ సమయంలోనే చెప్పినట్లు పేర్కొన్నాడు. రీసెంట్‌గా మాజీ ప్లేయర్ దినేశ్ కార్తీక్‌తో ఓ టీవీ కార్యక్రమంలో బుమ్రా మాట్లాడాడు. ఈ సందర్భంగా తాను టెస్టు కెప్టెన్సీని తిరస్కరించడానికి కారణాలు చెప్పాడు. వర్క్ లోడ్ కారణంగానే కెప్టెన్సీ వద్దనుకున్నానని చెప్పాడు. నాయకత్వం కన్నా బౌలింగ్‌కే ప్రాధాన్యం ఇవ్వాలనుకుంటున్నట్లు వివరించాడు.'నా నిర్ణయం వెనుక పెద్ద పెద్ద కథలు లేవు. కాంట్రవర్సీలు కూడా లేవు. ఐపీఎల్ సమయంలో రోహిత్, విరాట్ రిటైర్ కాకముందే నేను బీసీసీఐతో మాట్లాడాను. ఇంగ్లాండ్‌తో 5మ్యాచ్‌ల సిరీస్‌లో నా వర్క్‌లోడ్ గురించి చర్చించా. నా వెన్ను పరిస్థితి గురించి సంబంధిత వ్యక్తులతోనూ మాట్లాడాను. సర్జన్‌ను కూడా సంప్రదించాను. వర్క్‌లోడ్ విషయంలో ఎంత తెలివిగా ఉండాలో వాళ్లెప్పుడూ చెబుతుంటారు. వాళ్లతో చర్చించిన అనంతరం కొంచెం తెలివిగా ఉండాలని నిర్ణయించుకున్నా. ఆ తర్వాత బీసీసీఐతో మాట్లాడా. కెప్టెన్సీ రేస్‌లో నన్ను పరిగణనలోకి తీసుకోవద్దని చెప్పేశా"బీసీసీఐ నాకు కెప్టెన్సీని బాధ్యతలు ఇవ్వాలని భావించింది. కానీ నేనే వద్దన్నాను. ఎందుకంటే, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో మూడు మ్యాచ్‌లకు ఒకరు, రెండు మ్యాచ్‌లకు ఇంకొకరు కెప్టెన్‌గా ఉండడం కరెక్ట్ కాదు. నేను జట్టు ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తా. కెప్టెన్‌గానే కాదు. ఆటగాడిగా కూడా జట్టుకు ఎంతో చేయగలను. కెప్టెన్సీ ఒక హోదా. కెప్టెన్సీ గొప్ప గౌరవం. బాగా కష్టపడడం వల్లే నాకు ఆ అవకాశం వచ్చింది. నేను ప్లేయర్‌గా జట్టుకు ఎక్కువ సేవ చేయాలనుకుంటున్నా. అది బీసీసీఐ కూడా చెప్పా' అని బుమ్రా వివరించాడు.టెస్టుల్లో బుమ్రా

# నాలుగు రోజుల టెస్టులకి ఐసీసీ గ్రీన్ సిగ్నల్





నాలుగు రోజుల టెస్టులకు ఐసీసీ పచ్చజెండా ఊపినట్లు తెలుస్తోంది. అయితే ఇది 2025-27 ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ నుంచి కాకుండా 2027-29 డబ్ల్యూటీసీ నుంచి అమలవుతుందని తెలుస్తోంది. అయితే చిన్న దేశాలకు లబ్ధి చేకూర్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అయితే పెద్ద దేశాలైన ఇండియా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా మాత్రం ఎప్పటి మాదిరిగానే ఐదు రోజుల టెస్టులను ఆడేందుకు ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. గతవారం జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్ సందర్భంగా నాలుగు రోజుల టెస్టులపై చర్చ జరగగా, దీనికి సూత్రప్రాయంగా ఐసీసీ చైర్మన్ జై షా అంగీకరించినట్లు సమాచారం. నిజానికి చాలాకాలంగా నాలుగు రోజుల టెస్టులపై చర్చ జరుగుతోంది. చాలా బోర్డులు దీనిపై ఐసీసీపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. అయితే మరో రెండేళ్లలో నాలుగు రోజుల టెస్టులు సాకరమయ్యేందుకు అవకాశమున్నట్లు సమాచారం. నాలుగు రోజుల టెస్టుల ద్వారా చాలా తక్కువ సమయంలో ఎక్కువ టెస్టులు ఆడేందుకు చిన్న దేశాలకు ఉపయుక్తంగా ఉంటుందని ఐసీసీ భావిస్తోంది. నిజానికి పెద్ద దేశాలు మినహా చిన్న దేశాలు ఆడుతున్నప్పుడు, టెస్టులు మూడు, నాలుగు రోజుల్లోనే ముగిసి పోతున్నాయి. అలాగే ఆర్థికంగానూ ఐదు రోజుల పాటు టెస్టులను నిర్వహించడం కొన్ని చిన్న బోర్డులకు తలకు మించిన భారంగా మారుతోంది. అందుకే నాలుగు రోజుల టెస్టులకు డిమాండ్ చేశాయి. తాజా డబ్ల్యూటీసీ చాంపియన్ సౌతాఫ్రికా కూడా నాలుగు రోజుల టెస్టుల కోసం పట్టు పట్టినట్లు సమాచారం. ఇక 2017లోనే నాలుగు రోజుల టెస్టులను ప్రయోగాత్మకంగా ఆమోదం లభించింది. గతనెలలో జింబాబ్వేతో ఇంగ్లాండ్ నాలుగు రోజుల టెస్టు ఆడగా, 2019, 2023లో ఐర్లాండ్ తోనూ ఇంగ్లీష్ జట్టు నాలుగు రోజుల టెస్టులో తలపడింది. మరోవైపు నాలుగు రోజుల టెస్టులపై గతంలో కొన్ని విమర్శలు వచ్చాయి. భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఈ విధానానికి ససేమిరా అన్నాడు. టెస్టులు ఐదు రోజుల పాటు సాగాలని గళం విప్పాడు.ఇక 2025-27 ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ మంగళవారమే ప్రారంభమైంది. శ్రీలంక- బంగ్లాదేశ్ జట్ల మధ్య జరుగుతున్న తొలి టెస్టుతో ఈ సైకిల్ స్టార్ట్ అయింది. ఈ సైకిల్లో మొత్తం 27 టెస్టు సిరీస్ లు జరుగుతాయి. అందులో 17 సిరీస్ లు రెండు టెస్టులవి కాగా, మూడు టెస్టుల సిరీస్ లు ఆరున్నాయి. ఇక ఇంగ్లాండ్, ఇండియా, ఆస్ట్రేలియా మాత్రమే పరస్పరం ఐదు టెస్టుల సిరీస్ మ్యాచ్ లు ఆడుతున్నాయి. ఇక గతవారం జరిగిన 2023-25 డబ్ల్యూటీసీ ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాను ఓడించిన సౌతాఫ్రికా 27 ఏళ్ల తర్వాత తొలి ఐసీసీ టైటిల్ సాధించిన సంగతి తెలిసిందే.


# సూపర్ సెంచరీతో మ్యాక్స్‌వెల్ వరల్డ్ రికార్డ్

ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ అదరగొట్టాడు. అమెరికా డొమెస్టిక్ లీగ్ మేజర్ లీగ్ క్రికెట్‌లో జరిగిన తాజా మ్యాచ్‌లో మ్యాక్సీ విధ్వంసం సృష్టించాడు. ఈ టోర్నీలో వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న మ్యాక్స్‌వెల్, లాస్ ఏంజెలెస్‌తో జరిగిన మ్యాచ్‌లో సెంచరీతో కదం తొక్కాడు. 49 బంతుల్లోనే 106 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ క్రమంలోనే రోహిత్ శర్మ రికార్డ్ సమం చేశాడు.టీ20 కెరీర్‌లో తాజా సెంచరీ మ్యాక్స్‌వెల్‌కు ఎనిమిదో శతకం. దీంతో టీ20 క్రికెట్‌లో అత్యధిక శతకాలు బాదిన నాలుగో బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలోనే స్టార్లు రోహిత్ శర్మ, డేవిడ్ వార్నర్, ఆరోన్ ఫించ్, జాస్ బట్లర్ రికార్డును సమం చేశాడు. ఈ నలుగురు ప్లేయర్లు కూడా టీ20ల్లో ఇప్పటికే నాలుగేసి శతకాలు బాదారు. తాజా ఇన్నింగ్స్‌తో మ్యాక్స్‌వెల్ ఈ స్టార్ ప్లేయర్ల సరసన చేరాడు. ఈ లిస్ట్‌లో 22 సెంచరీలతో వెస్టిండీస్ స్టార్ క్రిస్ గేల్ టాప్‌లో ఉన్నాడు. ఆ తర్వాత బాబర్ అజామ్ (11), టీమ్‌ఇండియా స్టార్ విరాట్ కోహ్లీ (9), రెలీ రొసో (9) ఉన్నారు. ఈ ఇన్నింగ్స్‌తో మ్యాక్స్‌వెల్ టీ20ల్లో 10500 పరుగులు పూర్తి చేసుకున్నాడు. అలాగే అతడి ఖాతాలో 170 టీ20 వికెట్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆసీస్ స్టార్ వరల్డ్ రికార్డ్ సాధించాడు. టీ20ల్లో 10500 పరుగులు, 170o వికెట్లు, ఐదు సెంచరీలు సాధించిన ఏకైక ప్లేయర్‌గా రికార్డు నెలకొల్పాడు.ఇక మ్యాక్సీ ఇన్నింగ్స్ విషయానికొస్తే, ఈ మ్యాచ్‌లో తొలి 15 బంతుల్లో 11 పరుగులే చేశాడు. ఆ తర్వాత 34 బంతుల్లో 95 రన్స్‌తో రఫ్పాడించాడు. ఈ ఇన్నింగ్స్‌లో 2 ఫోర్లు, ఏకంగా 13 సిక్స్‌లతో బీభత్సం సృష్టించాడు. దీంతో వాషింగ్టన్ 208 పరుగులు చేసింది.



# పేసర్ హర్షిత్ రాణాకు గోల్డెన్ ఛాన్స్

**- భారత్- ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌కు ఎంపిక**





టీమ్ఇండియా యంగ్ పేసర్ హర్షిత్ రాణాకు గోల్డెన్ ఛాన్స్ దక్కింది. అతడు ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌లో తొలి మ్యాచ్‌కు ఎంపికయ్యాడు. భారత్ జట్టులో అతడిని చేర్చుతున్నట్లు బీసీసీఐ తాజాగా వెల్లడించింది. ఈ మేరకు ఓ పోస్ట్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. 'ఇంగ్లాండ్‌తో తొలి టెస్టు కోసం హర్షిత్ రానా టీమ్ఇండియాతో చేరనున్నాడు' అని ట్వీట్ చేసింది.అయితే ఇటీవల ఇండియా ఏ జట్టుకు ఎంపికైన హర్షిత్ ప్రస్తుతం ఇంగ్లాండ్‌లోనే ఉన్నాడు. అక్కడ ఇండియా ఏ తరపున ఆడిన రాణాను బీసీసీఐ తిరిగి భారత్‌కు పంపలేదు. అలాగే వర్క్ లోడ్ కారణంగా బుమ్రా ఆడని మ్యాచ్‌ల్లో హర్షిత్ బరిలో దిగే ఛాన్స్ ఉంది. కాగా, హర్షిత్ గతేడాది ఆస్ట్రేలియా సిరీస్‌లో టెస్టు అరంగేట్రం చేశాడు. కానీ ఆ సిరీస్‌లో పెద్దగా ప్రభావం చూపలేదు. 2 మ్యాచ్‌ల్లో నాలుగే వికెట్లు పడగొట్టాడు.తొలి టెస్టుకు భారత జట్టు : శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణాభారత్‌తో తొలి టెస్టుకు ఇంగ్లాండ్ జట్టు : షోయబ్ బషీర్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రైడన్ కార్సే, సామ్ కుక్, జాక్ క్రాలే, బెన్ డకెట్, జామీ ఓవర్టన్, ఆలీ పోప్, జో రూట్, జామీ స్మిత్ (వికెట్), బెన్ స్టోక్స్ (కెప్టెన్), జోష్ టోక్స్, క్రిస్

TO-DAY TELANGANA తెలంగాణ

# కొత్త ఫార్ములాని ఫాలో అవుతున్న ఉస్తాద్ రామ్!



ఇస్మార్ట్ శంకర్ బ్లాక్ బస్టర్ తరువాత రామ్ ఆ స్థాయి సక్సెస్‌ని సొంతం చేసుకోలేకపోతున్నాడు. లింగుస్వామితో చేసిన 'ది వారియర్', బోయపాటి శ్రీనుతో చేసిన 'స్కంద', పూరిజగన్నాథ్‌తో చేసిన 'డబుల్ ఇస్మార్ట్' వరుసగా ఫ్లాప్ కావడంతో కొంత ఆలోచనలో పడిన రామ్ తన పంథా మార్చుకున్నాడు. ఇస్మార్ట్ శంకర్ మూవీ నుంచి యాక్షన్ బాటపట్టిన రామ్ అది వర్కవుట్ కాకపోవడం, వరుస ఫ్లాపులు ఎదురవుతుండటంతో ఫైనల్‌గా తన రూటు మార్చుకున్నాడు.

యాక్షన్ ఎంటర్ టైనర్‌లతో చేతుల కాల్చుకున్న రామ్ వెంటనే తేరుకుని తనదైన మార్కు రొమాంటిక్ లవ్ స్టోరీలనే చేయాలి, అందులోనూ సెన్సిబుల్ మూవీస్ మాత్రమే చేయాలని నిర్ణయించుకున్నాడట.

ఈ మార్పులో భాగంగానే ప్రస్తుతం 'ఆంధ్రా కింగ్ తాలూకా' మూవీని చేస్తున్నట్టుగా తెలిసింది. ఇందులో కన్నడ హీరో ఉపేంద్ర సూపర్ స్టార్‌గా కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే.


ఇటీవలే ఫస్ట్‌లుక్‌తో పాటు టీమ్ గ్లింప్స్‌ని కూడా రిలీజ్ చేసి సినిమాపై అంచనాల్ని పెంచేసింది. మాస్ ఎలిమెంట్స్‌తో సాగే ఎమోషనల్ లవ్ డ్రామాగా దీన్ని తెరకెక్కిస్తున్నారు. అయితే ఈ సినిమా నుంచి రామ్ కొత్త ఫార్ములాని ఫాలో అవుతున్నట్టుగా తెలుస్తోంది. డబుల్ ఇస్మార్ట్ మూవీ వరకు రూ.25 నుంచి రూ.30 కోట్ల వరకు పారితోషికాన్ని డిమాండ్ చేసిన రామ్ 'ఆంధ్రా కింగ్ తాలూకా' కు మాత్రం ఆ స్థాయిలో డిమాండ్ చేయడం లేదట. ఈ సినిమాకు కొత్త పద్దతిని పాటిస్తున్నాడట. ఈ సినిమాకు రూ.10 కోట్లు మాత్రమే పారితోషికం తీసుకుంటున్న రామ్ మిగతా మొత్తాన్ని సినిమా లాభాల్లో వాటాని తీసుకుంటున్నాడట. ఇదే ఒప్పందాన్ని నిర్మాతలు రామ్‌తో చేసుకున్నట్టుగా ఇన్ సైడ్ టాక్. ఈ మూవీని మైత్రీమూవీ మేకర్స్ నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే సినిమాల నిర్మాణంలో కొత్త పంథాని పాటిస్తున్న మైత్రీ వారు రామ్‌తో ఈ సినిమా కోసం ప్రాఫిట్ అండ్ షేర్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారట. మహేష్ బాబు పి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో రామ్‌కు జోడీగా భాగ్యశ్రీ బోర్సే నటిస్తోంది.

# లేడీ క్వీన్‌తో సంయుక్త డేరింగ్ ఎంట్రీ!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన యాక్షన్ ఎమోషనల్‌డ్రామా భీమ్లానాయక్. త్రివిక్రమ్ దర్శకత్వ పర్యవేక్షణలో సాగర్ కె. చంద్ర డైరెక్ట్ చేసిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద కోవిడ్ టైమ్‌లోనూ ఏ స్థాయిలో సందడి చేసిందో అందరికి తెలిసిందే. ఇదే మూవీతో తెలుగు తెరకు ఎంట్రీ ఇచ్చింది మలయాళ సోయగం సంయుక్తమీనన్. ఆ తరువాత కల్యాణ్ రామ్ బింబిసార, డెవిల్, ధనుష్ సార్, సాయి ధరమ్ తేజ్‌తో విరూపాక్ష చిత్రాల్లో నటించి వరుస విజయాలతో క్రేజీ హీరోయిన్‌గా పాపులారిటీని సొంతం చేసుకుంది.! ప్రస్తుతం నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీనుల కలయికలో రూపొందుతున్న అఖండ 2లో నటిస్తోంది. దీనిపై భారీ అంచనాలే ఉన్నాయి. నిఖిల్‌తో స్వయంభులోనూ నటిస్తున్న సంయుక్త తాజాగా క్రేజీ ఆఫర్‌ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. వెర్సటైల్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న పూరి జగన్నాథ్ డైరెక్షన్‌లోనూ నటించే ఆఫర్‌ని దక్కించుకుంది. విజయ్ సేతుపతి హీరోగా పూరి ఓ భారీ యాక్షన్, ఎమోషనల్ డ్రామాని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో టాబుతో పాటు సంయుక్త మీనన్ కూడా కీలక పాత్రలో కనిపించబోతోంది. ఇవన్నీ పక్కన పెడితే సంయుక్త ఈ ఏడాది డేరింగ్ స్టెప్‌కు రెడీ అయిపోయింది. అదే బాలీవుడ్ ఎంట్రీ. బాలీవుడ్‌లో క్రేజీ కథానాయికగా పేరు తెచ్చుకున్న కాజోల్ తన సెకండ్ ఇన్నింగ్స్‌ని దూకుడుగా ప్రారంభించి వరుసగా లేడీ ఓరియెంటెడ్ సినిమా చేస్తోంది. ఇప్పటికే కాజోల్ నటించిన పవర్‌ఫుల్ లేడీ ఓరియెండెట్ ఫిల్మ్ మా రిలీజ్‌కు రెడీ అవుతోంది. జూన్ 27న ఈ మూవీని భారీ స్థాయిలో రిలీజ్ చేయబోతున్నారు. దీనితో పాటు కాజోల్ మరో పవర్ ఫుల్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. అదే మహారాగ్ని: క్వీన్ ఆఫ్ క్వీన్స్. ఈ సినిమాతో తెలుగు యువకుడు చంద్రన్ తేజ్ ఉప్పలపాటి దర్శకుడిగా బాలీవుడ్ ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నాడు. ప్రభుదేవా, నసీరుద్దీన్ షా, జిస్సుసేన్ గుప్తా కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీ ద్వారా సంయుక్త మీనన్ బాలీవుడ్‌కు గ్రాండ్‌గా ఎంట్రీ ఇవ్వబోతోంది. ఇందులో కాజోల్ కూతురిగా సంయుక్త కనిపించబోతోంది. హిందీలో రూపొందుతున్న ఈ మూవీని తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ భాషల్లోనూ భారీ స్థాయిలో రిలీజ్ చేయబోతున్నారు.



# నటుడు ఆర్య ఇంట్లో ఐటీ దాడులు



చెన్నైలోని "సీ షెల్" రెస్టారెంట్లపై ఆదాయపు పన్ను శాఖ (ఐటీ) అధికారులు బుధవారం ఉదయం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ రెస్టారెంట్ చైన్‌తో గతంలో సంబంధాలున్న ప్రముఖ తమిళ నటుడు ఆర్య నివాసంలోనూ ఏకకాలంలో సోదాలు జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. అన్నా నగర్, వేలచ్చేరి సహా నగరంలోని పలు "సీ షెల్" రెస్టారెంట్ శాఖలలో ఉదయం నుంచే ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. ఈరోజు ఉదయం ఐటీ అధికారుల బృందాలు "సీ షెల్" రెస్టారెంట్ల కార్యాలయాలు, శాఖలకు చేరుకున్నాయి. అన్నా నగర్ బ్రాంచ్‌లో ఐదుగురికి పైగా అధికారులు రెండు వాహనాల్లో ఉదయం 8 గంటలకు చేరుకుని తనిఖీలు ప్రారంభించినట్లు తెలిసింది. పోలీసుల బందోబస్తు నడుమ ఐటీ అధికారులు ఈ సోదాలు నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో పూనమల్లి హై రోడ్ లో ఉన్న నటుడు ఆర్య నివాసంలో కూడా మరో ఐటీ బృందం సోదాలు చేపట్టింది. గతంలో నటుడు ఆర్య ఈ అరేబియన్ రెస్టారెంట్ చైన్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత ఆర్య ఈ రెస్టారెంట్లను కేరళకు చెందిన కున్హి మూసా అనే వ్యాపారవేత్తకు విక్రయించినట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే కేరళలో కున్హి మూసాకు సంబంధించిన ఆస్తులపై ఐటీ శాఖ నిఘా పెట్టిందని, ఆ విచారణలో భాగంగానే చెన్నైలోని ఈ రెస్టారెంట్లు, ఆర్య నివాసంపై దాడులు జరుగుతున్నాయని భావిస్తున్నారు. ప్రధానంగా రెస్టారెంట్ ఆర్థిక లావాదేవీలు, యాజమాన్య మార్పులకు సంబంధించిన అంశాలపై ఐటీ అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. నటుడు ఆర్య కేరళకు చెందినవాడైనప్పటికీ, "అరిన్తుమ్ అరియామలుమ్" సినిమాతో తమిళ చిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేసి, పలు విజయవంతమైన చిత్రాలతో స్టార్‌గా ఎదిగారు. ప్రస్తుతం ఆయన పా. రంజిత్ దర్శకత్వంలో "వెట్టువమ్" చిత్రంలో నటిస్తున్నారు.

# ఏపీ హైకోర్టులో 'కన్నప్ప'కు ఊరట



మంచు మోహన్ బాబు, విష్ణు నిర్మించి, నటించిన కన్నప్ప చిత్రంలోని సన్నివేశాలు, పాత్రల పేర్లు బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని కించపరిచే విధంగా ఉన్నాయని బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు సిరిపురపు వెంకట శ్రీధర్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై నిన్న ఏపీ హైకోర్టు విచారణ జరిపింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఈ నెల 27న చిత్రం విడుదల కానున్నందున ఆ ప్రక్రియను నిలువరించాలని కోరారు. ఇందుకు అంగీకరించని హైకోర్టు.. ప్రతివాదులైన కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి, సీబీఎఫ్ సీ, సీఈవో, సీబీఎఫ్ సీ ప్రాంతీయ కార్యాలయ అధికారి, ఏపీ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, దర్శకుడు ముఖేష్ కుమార్, నటులు మోహన్ బాబు, విష్ణు, కన్నెగంటి బ్రహ్మానందం, పి. వెంకట ప్రభుప్రసాద్, సప్తగిరిలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఆగస్టు 1కి వాయిదా వేసింది. సినిమా విడుదల అయ్యాక అభ్యంతరకర విషయాలు ఉంటే తొలగించేలా ఆదేశిస్తామని న్యాయమూర్తి పేర్కొన్నారు. దీంతో కన్నప్ప చిత్రం విడుదలకు హైకోర్టు నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చినట్టయింది.

# '8 వసంతాలు' అలాంటి కథే: డైరెక్టర్ ఫణీంద్ర




పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన '8 వసంతాలు' ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది. ఈ చిత్రానికి ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించారు. అనంతిక సునీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు సోల్‌ఫుల్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతోంది. ఈ చిత్రం జూన్ 20న వరల్డ్ వైడ్ విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. "ఒక బలమైన స్త్రీ పాత్ర చుట్టూ కథను చెప్పాలని అనిపించింది. మా అత్తయ్యలు, ఇంట్లో, చుట్టుపక్కల చాలా బలమైన స్త్రీ పాత్రల మధ్య పెరిగాను. ఎప్పటినుంచో ఆ దృక్కోణం ఉంది. ఈ ఫిల్మ్ తో ఒక పూర్ణస్థాయి తీసుకోవాలనిపించింది. నేను రాసుకున్న పాత్రకు అనంతిక సరిగ్గా సరిపోయింది. కేవలం నటిగానే కాదు, దాదాపు 13 కళలలో ఆమెకు ప్రవేశం ఉంది. తనకి మార్షల్ ఆర్ట్ వచ్చు.

# మారుతి నెక్స్ట్ టార్గెట్ బన్నీ-చరణ్!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో మారుతి సినిమా 'రాజాసాబ్' తీయడం అన్నది ఊహించనది. అనుకోకుండా ఈ కాంబినేషన్ సెట్ అయింది. కామెడీ నేపథ్యం గల హారర్ చిత్రాలను ప్రభాస్ లైక్ చేసే హీరో కావడంతో మారుతికి ఈ ఛాన్స్ దక్కిందన్నది కాదనలేని వాస్తవం. ఈ కాంబినేషన్ లో సినిమా ప్రచారం మొదలైన కొత్తలో కొన్ని విమర్శలు కూడా తెరపైకి వచ్చాయి. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మారుతితో ఏ తరహా సినిమా తీస్తాడు? అన్నది ప్రధానంగా హైలైట్ అయింది. మెగా కాంపౌండ్ కు చెందిన మారుతి కి బన్నీ అవకాశం ఇవ్వకుండా ప్రభాస్ ఛాన్స్ ఇవ్వడం ఏంటనే సందేహం కూడా వ్యక్తమైంది. కారణాలు ఏవైనప్పటికీ మారుతికి దర్శకుడిగా మంచి అవకాశం ఇది. 'రాజా సాబ్' సక్సెస్ అన్నది అతడిని స్టార్ డైరెక్టర్ల జాబితాలో నిలబెట్టే చిత్రమవ్వాలి. ఇంత వరకూ మారుతి స్టార్ డైరెక్టర్ల జాబితాలో స్థానం సంపాదించని సంగతి తెలిసిందే. ఇప్పటి వరకూ కొంత మంది దర్శకులు మాత్రమే ఆ రేసులో ఉన్నారు. వాళ్లతోనే రామ్ చరణ్, ఎన్టీఆర్, బన్నీ, మహేష్ లాంటి స్టార్ హీరోలు సినిమాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇలాంటి స్టార్లతో మారుతికి అవకాశాలు రావాలంటే రాజాసాబ్ సక్సెస్ అన్నది అత్యంత కీలకం. ప్రభాస్ పాన్ ఇండియా మార్కెట్ 2000 కోట్లపైనే. కానీ రాజాసాబ్ యూనివర్శల్ కాన్సెప్ట్ కాదు కాబట్టి ప్రభాస్ మార్కెట్ ఆధారంగా బేరీజు వేయడానికి లేదు. ఈ నేపథ్యంలో మారుతి తన కథా బలం...ప్రభాస్ ఇమేజ్ తో మెప్పించగలిగి మంచి వసూళ్లు సాధించిన చిత్రంగా అందించాలి.

